17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
బుధవారం | 26 జూన్ 2024 | పేజీలు 11

# ముగిసిన అవధూత శ్రీ ఎర్రితాత ఆరాధనోత్సవాలు

**చత్రప్రభ అలంకారంలో శ్రీ ఎర్రితాత**

**ఉట్ల పరుషను తిలకించిన వేలాది మంది భక్తులు**

బెలుగుప్ప, మేజర్ న్యూస్ :

బెలుగుప్ప గ్రామంలో శాంతి దామంలో వెలిసిన అవధూత శ్రీ ఎర్రితాత ఆరాధనోత్సవాలు నేటితో ముగిసాయి స్వస్థి శ్రీ క్రోధి నామ సంవత్సరం జ్యేష్ఠ బహుళ విదియ మొదలు చవితి వరకు మూడు రోజులు శ్రీ అవధూత శ్రీ ఎర్రితాత 88వ ఆరాధన ఉత్సవాలు కనుల పండుగగా జరిగాయి. జ్యేష్ఠ బహుళ చవితి మంగళవారం ఉదయం శ్రీ ఎర్రి తాత మూలవిరాట్ కు అభిషేకాలు, అర్చనలు అనంతరం మహా మంగళహారతి నిర్వహించారు. అనంతరం తీర్థ



ప్రసాద వినియోగం సాయంత్రం 5 గంటలకు శ్రీ ఎర్రి తాత స్వామివారు "చత్ర ప్రభ అలంకారము"లో భక్తులకు దర్శనం ఇచ్చారు స్వామి వారిని బెలుగుప్ప గ్రామం భక్తులే కాక మండల పరిధిలోని ఇతర గ్రామాలభక్తులు, కర్ణాటక రాష్ట్రంనుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని

మిగతా 4లో



## అనిల్... ఓ పర్యావరణ సైనికుడు!!

- పక్షులు మొక్కలే ఆయన ప్రాణం
- గ్రీన్ ఆర్మీతో ఆహ్లాద వాతావరణం కోసం పడరాని పాట్లు
- అందరివాడిగా మెలుగుతూ అందరిచేత మన్ననలు
- సమయం దొరికితే చాలు మొక్కలు నాటే కార్యక్రమాలు
- ప్లాస్టిక్ నియంత్రణలోనూ ప్రత్యేక భూమిక
- చిరు వ్యాపారులకు చేదోడుగా కలుషిత ప్రియులకు గొడ్డలిపెట్టుగా..
- ఇది గ్రీన్ ఆర్మీ, అనంతపురం అనిల్ కుమార్ ప్రస్థానం

04 పేజీలో

## ముదిగుబ్బలోని పేదల సొంతింటికల నెరవేరేనా?

- సొంతింటి కోసం ఏళ్ల తరబడి ఎదురుచూపులు
- నూతన ప్రభుత్వంపై ఆశలు పెట్టుకున్న పేదలు

08



# గ్యాస్ డెలివరీ వసూళ్లు



## పట్టించుకోని అధికార యంత్రాంగం

**గ్యాస్ వినియోగదారులపై భారీ భారం**

**అడ్డు అదుపు లేకుండా వసూళ్లు**

**నగరంలో గ్యాస్ డెలివరీ వసూళ్లు భారీగా సాగుతున్నాయి. ఇంటి వద్దకు గ్యాస్ డెలివరీ చేయాలంటే పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. గ్యాస్ వినియోగదారులపై భారీ భారం పడుతున్నా అధికార యంత్రాంగం మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్

అనంతపురం నగరంలో భారత్ గ్యాస్ వినియోగదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వీటికి సంబంధించి సంబంధిత గ్యాస్ ఏజెన్సీ వారిని సంప్రదించినా వారు కనీస చర్యలు కూడా తీసుకోకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో ఎలాంటి చార్జీలు డెలివరీ చార్జీలను వసూలు చేయరాదని జిల్లా అధికార యంత్రాంగం వాటికి సంబంధించిన నివేదికలను విడుదల చేశారు. అవి ప్రస్తుతం కేవలం నోటిమాట గానే మారిపోయాయి. అధికారుల దాడులు చేయకపోవడం నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నాడంతో డెలివరీ చార్జీల పేరుతో భారీ మొత్తంలో వినియోగదారుల నుంచి వసూలు చేస్తున్నారంటూ వినియోగదారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి వాటిని కట్టడి చేయాల్సిన అధికార యంత్రాంగం మొద్దు నిద్ర పోతోదని తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనంతపురం నగర పరిధిలో ఉన్న అనేక గ్యాస్ ఏజెన్సీలు ఇదే వ్యవహారాన్ని కొనసాగిస్తున్నాయని



దీంతో వినియోగదారులకు తిప్పలు తప్పడం లేదంటూ వాపోతున్నారు. తాము ఆన్లైన్ ద్వారా మొత్తం వ్యయాన్ని చెల్లించామని చెప్పిన తమకు మాత్రం డెలివరీ చార్జెస్ అందించాలని ఒక్కసారిగా వారిపై ఒత్తిడి చేస్తున్నారు. వీటికి సంబంధించి వినియోగదారులు సంబంధిత అధికారులపై ఫిర్యాదు చేసిన వారు పట్టించుకోవడం లేదంటూ అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అసలే గ్యాస్ హారం మోస్తున్న వినియోగదారులకు ఇలాంటి అదనపు చార్జీల పేరుతో వారి నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్న అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదంటూ అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. వినియోగదారుల నుంచి 30 నుంచి 50 రూపాయల వరకు వసూళ్లు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గ్యాస్ వినియోగదారులపై పడుతున్న ఈ భారానికి అధికారులే ప్రధాన కారణం అంటూ వినియోగదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు డెలివరీ చార్జీలు లేకుండా గ్యాస్ ను డెలివరీ చేసేలా చర్యలు తీసుకోవాలని వినియోగదారులు పెద్ద ఎత్తున కోరుతున్నారు.



# లెట్రిన్ గుంతలోని నీళ్లు బస్టాండ్ ఆవరణలోకి..

## ఇలా అయితే విష జ్వరాలు ప్రబలవా ?

**కలెక్టర్ మాటలు బేఖాతర్**

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కణేకల్లు ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రజల ప్రాణాలతో చెలగాటం. సీజనల్ వ్యాధులు విజృంభిస్తూ అతిసార వ్యాధి కేసులు అనంత జిల్లాలో క్రమంగా పెరుగుతున్నాయి. జిల్లా కలెక్టర్ ఇటీవలే కణేకల్లు పర్యటనలో ఆర్టీసీ మరుగుదొడ్ల బహిరంగ విసర్జనపై కన్నెర్రజేసినా, కలెక్టర్ ఆదేశాలను బేఖాతర్ చేసి మంగళవారం ఆర్టీసీ బస్టాండ్‌లో మలమూత్ర విసర్జన, మురుగు నీరు సిబ్బంది ఆవరణంలో వదులుతున్నారు. ప్రయాణికులు, ప్రజలు ఆర్టీసీ చర్యపై మండిపడుతున్నారు. ఆర్టీసీ అధికారులకు ఆదాయంపై ఉన్న శ్రద్ధ బస్టాండులో మౌలిక సదుపాయాలు కల్పించడంలో లేదని, ప్రజలు లెట్రిన్ గుంత లోని నీళ్లు బస్టాండ్ ఆవరణలోకి తోడవడం వలన విష జ్వరాలు అవకాశముందని, జిల్లా అధికారులు ఈ ఘటనపై స్పందించాలని ప్రయాణికులు కోరుతున్నారు.



## జాతీయ రహదారి నిర్మాణం పనులు వేగవంతం చేయాలి

**సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్**

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** జాతీయ రహదారి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణ పనులను పరిశీలించారు. బుక్కపట్నం మండలంలో 2 ప్యాకేజీ కింద బుక్కపట్నం పట్టణ సరిహద్దులో కొంత భూమి, పుట్టపర్తి మండలంలోని పుట్టపర్తి, ఏనుములపల్లి, బ్రాహ్మణపల్లి, కప్పల బండ, జగరాజుపల్లి గ్రామాల పరిధిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ భూ నష్టపరిహారం కొరకు రైతుల వద్ద గల ఆధారాలతో మరియు బ్యాంకు వివరాలతో రైతులకు నోటీసులు అందజేయాలన్నారు. అవార్డు ద్వారా లబ్ధి పొందిన రైతు పేరు, సర్వే నెంబరు, విస్తీర్ణము, మొత్తం, రిమార్క్ ల జాబితాను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఒడిసి మండలంలోని గాజుకుంట్లపల్లి నందు జాతీయ రహదారు నిర్మాణ పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## బడి మానేసిన పిల్లలను బడిలో చేర్పించండి

**డి.ఈ.ఓ వరలక్ష్మి**

**తాడిపత్రి మేజర్ న్యూస్:** బడి మానేసిన పిల్లలందరినీ నూరు శాతం బడిలో చేర్పించాలని డీఈవో వరలక్ష్మి అధికారులను ఆదేశించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మునిసిపల్ హై స్కూల్ నందు మంగళవారం ఎంఈఓ నాగరాజు అధ్యక్షతన ఎంఈఓ, హెచ్ఎం, కేజీబీవీ ఎస్.ఓ, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్, ఎడ్యుకేషన్ సెక్రటరీ, సిఆర్పిలకు విద్య, పాఠశాల విధి విధానాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఈఓ వరలక్ష్మి డివైఈఓ శ్రీదేవి పాల్గొన్నారు.



ఈ సందర్భంగా డిఈఓ వరలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు గ్రామాలలో, పట్టణంలోని వార్డులలో బాధ్యతాయుతంగా పర్యటించి బడి మానుకున్న పిల్లలందరినీ బడిలో చేర్పించాలన్నారు. అలాగే బడికి రాని పిల్లలు ఉన్న ఎడల వారి తల్లిదండ్రులకు నచ్చజెప్పి బడిలో చేర్పించాలన్నారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు శాతం నూరు శాతం ఉండాలన్నారు. ప్రతి విద్యార్థికి ఎప్పటికప్పుడు పంపిణీ అయ్యే విద్యార్థుల బ్యాగు, పుస్తకాలు తదితర కిట్లులను పరిశీలించి పంపిణీ చేయాలన్నారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటించాలన్నారు.

మిగతా 3లో

## రాష్ట్రస్థాయి జోనల్ స్కేటింగ్‌లో ప్రతిభ కనపరిచిన చిన్నారి హేత్విక రెడ్డి..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : రాష్ట్రస్తాయి రోలర్ స్కేటింగ్ చాంపియన్షిప్ లో అనంతపురం హౌసింగ్ బోర్డు కు చెందిన హేత్విక రెడ్డి శ్రీ. సరస్వతి విద్యా మందిరం లో రెండవ తరగతి చదువుతున్న ఈ చిన్నారి రెండు రజత పతకాలు సాధించింది. ఈ నెల 21 నుంచి 23 వరకు తిరుపతి లో నిర్వహించిన ఈ స్కేటింగ్ పోటీల్లో అనంతపురం జట్టు తరుపున పాల్గొని ఈ రెండు పతకాలు సంధించింది. ఎన్టీఆర్ రోలర్ స్కేటింగ్ అకాడమీలో కోచ్ ఆంజనేయులు దగ్గర శిక్షణ తీసుకుంటుంది. పాఠశాల ఉపాధ్యాయుల సహకారం ఎంతో వుందని తల్లిదండ్రులు చెప్పడం అతిశయోక్తి కాదు. ఫ్యూచర్ లో మరిన్ని పతకాలు సాధించాలని పలువురు కోరుతున్నారు.

## నిలుపుదల చేసిన వృద్ధ్యాప్య పెన్షన్‌ను పునరుద్ధరించాలని ఎంపిడిఓకు వృద్ధురాలి వినతి



గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మండల పరిధిలోని కసాపురం గ్రామ పరిధిలో నివాసం ఉంటున్న కొంచె నాగమ్మ నిలుపుదల చేసిన తన వృద్ధ్యాప్య పెన్షన్ ను తిరిగి పునరుద్ధరణ చేయాలని ఎంపిడిఓకు వినతిపత్రంను సమర్పించింది. ఈ సందర్భంగా కొంచె నాగమ్మ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా పెన్షన్ పొందుతున్న తనకు 79సంవత్సరాలు ఉన్నాయని (కాపు నాగమ్మ), గత ప్రభుత్వం ఒకే రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకోవటం వల్ల తన పెన్షన్ ను తొలగించారని, నారా చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఒకే రేషన్ కార్డులో ఇద్దరూ అర్హులు ఉంటే ఇద్దరికీ కూడా పెన్షన్ ను ఇచ్చారని, ఐతే గత వైస్సార్ ప్రభుత్వంలో తన పెన్షన్ ను తొలగించారని, దీనివల్ల అనేక అనారోగ్య సమస్యలు రావటం వల్ల మందులు తదిదర వాటికి ఆర్దికంగా ఇబ్బంది కలిగి తీవ్ర నష్టం కలుగుతుంది అని ఆమె వాపోయారు. కావున దయతలిచి తన పెన్షన్ ను తిరిగి మంజూరు చేయాలని ఆమె కోరారు.

## కురుబ సిద్ధారెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

### మృతుని కుటుంబాన్ని ఓదార్చిన వైకాపా యువ నేత వై భీమిరెడ్డి



ఉరవకొండ, మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కురుబ సిద్ధారెడ్డి అనారోగ్యంతో మృతి చెందడం పార్టీకి తీరని లోటు అని శాసనమండలి సభ్యులు వై. శివరామిరెడ్డి తనయులు వై. భీమిరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల గ్రామంలో మృతుడు సిద్ధారెడ్డి స్వగృహాన్ని సందర్శించిన వై. భీమిరెడ్డి ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిద్ధారెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ముష్టూర్ ఎర్రి స్వామి, కౌకుంట్ల రామాంజనేయులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ జ్యోతి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి :

### ఎస్ఎఫ్ఐ నాయకులు



గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ : పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు అక్రమంగా అమ్ముతున్నటువంటి విజ్ఞాన్ జ్యోతి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. మంగళవారం గుంతకల్లు పట్టణంలో ఉన్నటువంటి విజ్ఞాన్ జ్యోతి స్కూల్ యాజమాన్యం అక్రమంగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు విక్రయించడంపై ఎస్ఎఫ్ఐ నాయకులు ఎంఈఓ కు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ సీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకీ, కిషోర్, సునీల్, సాయి చరణ్, వేణు తదితరులు పాల్గొన్నారు.



**జేష్ఠమాసం బహుళ చవితిని పురస్కరించుకొని మంగళవారం అనంతపురం 3వరోడ్డు శ్రీ షిరిడి సాయి మందిరములో శ్రీ సంకష్టహర చతుర్థి వ్రతము. ప్రత్యేక అలంకరణలో విఘ్నేశ్వరుడు...**

- అనంతపురం విద్య మేజర్ న్యూస్

## ఒక చోట అనుమతి, మరో చోట నిర్వహణ...

### ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### ఆంగ్ల, మాధ్యమ పాఠశాలలపై కనీస పర్యవేక్షణ కరువు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలోని శాంతినికేతన్, వాణి విద్యా నికేతన్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలల ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అనుమతులు ఒకచోట తీసుకొని, మరోచోట కొనసాగుతున్నాయని, అలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాల్సిన మండల విద్యాశాఖ అధికారి తనకేమి తెలియనట్టు వ్యవహరిస్తున్నారని, అలాంటి అధికారుల తీరుపై విచారణ జరిపి, శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేస్తున్నట్లు టిఎన్ఎస్ఎఫ్ ఉరవకొండ నియోజకవర్గం అధ్యక్షులు ప్యారం భరత్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సుధాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం టిఎన్ఎస్ఎఫ్ నాయకులు విలేకరులతో మాట్లాడారు. పట్టణంలోని ఆంగ్ల మాధ్యమ పాఠశాలలను సందర్శించగా క్షేత్రస్థాయిలో విస్తూ పోయే అక్రమాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. పాఠశాలల నిర్వహణ కోసం ప్రభుత్వం నుంచి ఒకచోట అనుమతి పొంది, మరోచోట వాటిని కొనసాగిస్తూ ఇటు విద్యాశాఖను, అటు విద్యార్థులను మోసం చేస్తున్నారని విమర్శించారు. శాంతినికేతన్ పాఠశాల యాజమాన్యం ఒకచోట ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకుని గత ఆరేళ్ల కాలంగా మరో ప్రాంతంలో యదేచ్చగా పాఠశాలను కొనసాగిస్తున్న మండల విద్యాశాఖ అధికారి కనీస చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. ఎన్నోసార్లు ఆంగ్ల మాధ్యమ పాఠశాలల అక్రమాలపై ఫిర్యాదు చేసినా విద్యాశాఖలో కదిలిక లేకపోవడం ఎన్నో అనుమానాలకు తావిస్తోందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలాది రూపాయలు వసూలు చేసి తప్పుడు చిరునామాలతో పాఠశాలను నిర్వహించుట ప్రభుత్వ నిబంధనలను ఉల్లంగించడమేననీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. పాఠశాలల యాజమాన్యాలు అందించే తాయిలాలకు కక్కుర్తి పడి, మండల విద్యాశాఖ అధికారి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

తప్పుడు అనుమతులతో కొనసాగుతున్న ఆంగ్ల మాధ్యమ పాఠశాలలపై తక్షణ చర్యలు తీసుకోవాలని, మామూళ్ల మత్తులో పడి గత కొన్నేళ్ల కాలంగా ఇక్కడే తిష్ట వేసిన మండల విద్యాశాఖ అధికారి పై తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులను కోరుతున్నట్లు విద్యార్థి సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు ప్రశాంత్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌ను కలిసిన జనసేన పార్టీ సమన్వయ బాధ్యుడు వాసగిరి మణికంఠ



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : ఇటీవల ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్‌ని మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయ బాధ్యుడు వాసగిరి మణికంఠ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ వందకు వంద శాతం విజయంతో అసాధ్యాన్ని కూడా సాధ్యం చేసి, దేశ రాజకీయాల్లోనే కనీవినీ ఎరుగని చారిత్రాత్మక విజయం మీ సారథ్యంలో నమోదు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఉమ్మడి అనంత జిల్లా వ్యాప్తంగా ఎన్డిఏ కూటమి విజయానికి చాలామంది జనసేన శ్రేణులు కష్టపడ్డారని వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని అలాగే గుంతకల్లు నియోజకవర్గంలోని పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం పవన్ కళ్యాణ్ స్పందిస్తూ అతి త్వరలోనే పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని, అన్ని నియోజకవర్గాల సమస్యలు పరిష్కరించి, అభివృద్ధికి సహకరిస్తానని భరోసానిచ్చారు.

## మోపిడిలో డయేరియా (అతిసార) నియంత్రణకు చర్యలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : డయేరియా (అతి సారా) నియంత్రణకు గ్రామస్తులు అవసరమైన చర్యలు పాటించాలని మండల విస్తరణ అధికారి చంద్రమౌళి, సిహెచ్ఓ నాగ రంగయ్య తెలిపారు. మంగళవారం అతిసార నేపథ్యంలో అధికారులు గ్రామంలోని పరిసరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పరిసర ప్రాంతాల్లో పారిశుధ్యం చర్యలు చేపట్టారు. తాగునీటి పైపులైను లను పరిశీలించారు. ఓవర్ హెడ్ ట్యాంక్ ను శుభ్రం చేయించారు. గ్రామంలో మంచినీళ్లు తిప్పే వాల్వలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో చిన్న నీటి ట్యాంకులను అన్నింటిని పరిశీలించి, వాటికి అవసరమైన మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శి రమణ ను ఆదేశించారు. డయేరియా చికిత్స పొంది ఇటీవల ఆసుపత్రి నుంచి ఇంటికి చేరిన రామాంజినమ్మతో మాట్లాడి, ఆమెకు అవసరమైన సూచనలు చేశారు. రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య ఆరోగ్య సిబ్బంది అనుసరించాల్సిన దినచర్యల పట్ల అవగాహన కల్పించారు. తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యక్తి గత పరిశుభ్రత అలవర్చుకోవాలని, వేడిగా ఉండే ఆహారాన్ని తీసుకుంటే మేలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శేఖర్, ఏఎన్ఎం అనూష, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాల విత్తన విక్రయాలపై తనిఖీ చేసిన అగ్రికల్చర్ ఆఫీసర్ కె స్వాతి

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : మంగళవారం గుంతకల్లు అగ్రికల్చర్ ఆఫీసర్ కె స్వాతి గుంతకల్లో వున్నటువంటి ఎరువుల దుకాణాలలోని విత్తన విక్రయాల పై తనిఖీ చెయ్యగా అందులో కోరమాండల్ భీమలింగ ఫర్టిలైజర్. సుదర్శన్ ఫర్టిలైజర్, మల్లికార్జున ఫర్టిలైజర్ షాప్స్ లలో అమ్ముతున్నటు వంటి కంది మరియు ఆముదములకు సంబంచిన రిజిస్టర్లను మరియు అమ్మకాలకు సంబంధించిన వాటిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్వాతి మాట్లాడుతూ దుకాణదారులు ఎవరైనా అవకతవకలకు పాల్పడిన నకిలీ మరియు నాణ్యత లేని కల్తీ విత్తనాలు రైతులకు అమ్మినట్లు మా దృష్టికి వస్తె కచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకోనీ అవసరం అయితే షాప్‌ను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## గుంతకల్లు ఎమ్మెల్యే జయరాంను కలిసిన అర్బన్ బ్యాంకు డైరెక్టర్ సుంకర రమేష్..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ని అనంతపురం కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ సుంకర రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుంకర రమేష్ మాట్లాడుతూ... మొదటగా గుంతకల్ శాసనసభ్యులుగా విజయం సాధించినందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ అనంతపురం కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ మురళీధర్ నేతృత్వంలో బ్యాంక్ సాధించిన అభివృద్ధి తీరును ఆయన వివరించి గతంలో బ్యాంక్ ఛైర్మెన్ మురళీధర్ హామీ మేరకు గుంతకల్ లో అనంతపురం అర్బన్ బ్యాంక్ శాఖను ఏర్పాటు చేయుటకు కృషి చేస్తున్నారని దీనికి సహకరించాలని ఆయనకు తెలిపారు. అర్బన్ బ్యాంక్ సేవలు గుంతకల్ వాసులకు కూడా ఎంతో అవసరమని నూతన బ్రాంచ్ బ్యాంకు ఏర్పాటు కోసం శాసనసభ్యులు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాయల్ యూత్ నాయకులు రాయల్ రంగా, వంశీ, పని, శివ, సాకే రాజ , తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ పురంలో వ్యక్తిపై హత్యాయత్నం



## రాడ్లు, రాళ్లతో దాడి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** బుక్కరాయసముద్రం మండలంలోని రోటరీ పురం గ్రామంలో లింగ నాయుడు అనే వ్యక్తిపై వారి సమీప బంధువు గుర్రం సాయినాథ్ మంగళవారం సాయంత్రం రాడ్లు రాళ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. సంఘటనకు సంబంధించి బాధితులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రోటరీ పురం గ్రామానికి చెందిన లింగ నాయుడు కు సంబంధించిన భూమిని అక్రమంగా కాజేసేందుకు కుట్ర పన్నిన గుర్రం సాయినాథ్ వారి భూమిని తమ పేరు మీద మార్చాలంటూ తీవ్రవత్తిడి చేశాడు. దీంతో తన వ్యవసాయ పొలంలో పనులు చేసుకుంటుండగా ఒక్కసారిగా రాళ్లు రాడ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. దీంతో అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉందని పరీక్షించిన వైద్యులు వెల్లడించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### రెండు రోజులుగా వివాహిత నగ్నంగా

# తిరుగుతున్నా పట్టించుకునే వారే లేరా?

### మహిళా రక్షణ అధికారులు ఏమయినట్లు?

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రం పలు కాలనీలలో ఒక 25ఏళ్ల వివాహిత మతిస్థిమితంలేక బట్టలు లేకుండా తిరుగుతున్నా అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోయారు. సోమవారం రాత్రి ఉరవకొండ రోడ్డు నందు ఆ మహిళ బట్టలు చించుకొని బజారున పోతుంటే యువకులు ప్రజలు పెద్ద ఎత్తున చూస్తూ ఉన్నారే తప్ప ఎవరు సాయం చేయలేకపోయారు. కానీ ఆ కాలనీలోనే నివసిస్తున్న ట్రాన్స్ జెండర్స్ ఉల్లిగమ్మ అవ్వలు ఈ విషయం తెలుసుకొని తమ నైటీని తీసుకొని వచ్చి ఆ మహిళకు వేశారు. ఉల్లిగమ్మ వాళ్లకు ఉన్నంత దయాదాక్షిణం సామాన్య ప్రజలకు లేకుండా పోయిందేమి మహిళా రక్షణ కోసం మహిళల కోసం ఎన్నో చట్టాలు అధికారులు ఉన్న స్థానిక సిడిపిఓ దృష్టికి అంగనవాడి కార్యకర్తల గాని ఆయాల గానీ ఎందుకు తీసుకుపోవడం లేదో అర్థం కావడం లేదు. మంగళవారం రామనగర్, ఇందిరమ్మ కాలనీ నందు అదే వివాహిత బట్టలు లేకుండా తిరుగుతుండడంతో స్థానికులు భయభ్రాంతులకు లోనవుతున్నారు ఈ విషయమై అధికారులు స్పందించి ఆ మహిళను జిల్లా పునరావాస కేంద్రానికి తరలించి చికిత్స చేసి కాపాడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగం పై ఎంతైనా ఉంది అధికారులు స్పందించి ఆ మహిళకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# బడి మానేసిన పిల్లలను బడిలో చేర్పించండి

▸▸ మొదటి పేజీ తరువాయి

అలాగే విద్యార్థులు మొక్కలను ప్రతిరోజు పరిశీలించే విధంగా వారికి సూచించాలన్నారు. పాఠశాలలోని పరిసరాలను, వంట గది, మల, మూత్ర కేంద్రం పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు ఆదేశించారు. ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా తమ విధులను నిర్వర్తించాలని తెలియజేశారు.

# రేపటి ఉజ్వల భవిష్యత్తు కోసం... చిన్నారులను బడికి పంపించాలి

### - ఉరవకొండ ఎంపీడీవో సుబ్బరాజు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రేపటి ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రతి చిన్నారిని బడికి పంపాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'నేను బడికి పోతా' కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు విజయవంతం చేయాలని ఉరవకొండ ఎంపీడీవో సుబ్బరాజు తెలిపారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో నేను బడికి పోతా మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి పిల్లవాడిని వంద శాతం బడిలో చేర్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఆరు సంవత్సరాల నుండి 14 సంవత్సరాల మధ్యలో ఉన్న పిల్లలు కచ్చితంగా బడిలో ఉండాలని సూచించారు. బడి ఈడు పిల్లలందరినీ తిరిగి బడిలో చేర్పించాలని ఆదేశించారు. ప్రతి చిన్నారిని బడికి పంపించడంలో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వానికి సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. ఆడపిల్లలను ఎదగనిద్దాం, అమ్మాయిలను చదువుకోనిద్దాం అన్న నినాదాన్ని ప్రజల్లో విస్తృతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి చంద్రమౌళి, ఎంఈఓలు ఈశ్వరప్ప, రమాదేవి, కేజీబీవీ ప్రత్యేక అధికారి ధనలక్ష్మి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ పద్మజ, ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశ్రాప్ వలి, సర్మస్ వలి, ఉపాధ్యాయులు హరి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, సచివాలయ వెల్ఫేర్ ఎడ్యుకేషన్ సహాయకులు, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ తదితరులు పాల్గొన్నారు.





### గంగవరం గ్రామంలో

# గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గంగవరం గ్రామం నందు రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకం క్రింద ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరాన్ని మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సుబ్రహ్మణ్యం హాజరై అనంతరం మాట్లాడుతూ వ్యాధి నివారణకు సంబంధించి అవసరమైన వ్యాక్సిన్లు మరియు మందులు 99% పశుసంవర్ధక శాఖ ఉచితంగా అందిస్తుందని, 75% రాయితీతో గడ్డి జొన్నలు అందుబాటులో ఉన్నాయి. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని వాటి ద్వారా వచ్చిన మేతను ఎండా కాలానికి నిలువ చేసుకోవాలని చెప్పారు. అదేవిధంగా ప్రభుత్వం 80% రాయితీతో ఇచ్చే పశు బీమా పథకం కూడా త్వరలో అందుబాటులోకి వస్తుందని, చనిపోయిన పశువులు నష్టపోకుండా ఉండాలంటే ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు తెలిపారు. ఉపసంచాలకులు ఉరవకొండ డివిజన్ డాక్టర్ జి వెంకటేష్ గొడ్డు మోతు పశువుల చికిత్స శిబిరములో మీకు ఉచితంగా ఎముకల పొడి, ఎద మాత్రలు, విటమిన్ ఇంజక్షన్లు, మినరల్ ఇంజక్షన్లు ఇస్తామని తద్వారా మీ పశువులు సకాలంలో ఎదకు వచ్చి కట్టు నిలుస్తాయని రైతులకు తెలియజేశారు. జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ అధికారి డాక్టర్ టీవి సుధాకర్ మాట్లాడుతూ ప్రస్తుతము లింగ నిర్ధారిత వీర్యము అందుబాటులో ఉందని ఇది జిల్లాలోని ప్రతి పశువుల వైద్యశాలకు మరియు క్షేత్రస్థాయిలో పనిచేయుచున్న పశుసంవర్ధక సహాయులకు అందుబాటులోకి వస్తుందని, ఈ వీర్యం గనుక పశువులకు వేయించుకున్నచో 90% ఆడదూడలు పుడతాయని కేవలం 10 శాతం మాత్రమే మగధూడలు పుట్టే అవకాశం ఉందని తెలియజేశారు. ఈ వీర్యము రెండు ఇంజక్షన్లు కలిపి కేవలం 500 రూపాయలు మాత్రమే. మొత్తం ధర రూ.1350లు అందులో 850 రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ ఉందని రైతులకు తెలియజేశారు. రెండు ఇంజక్షన్లు వేసిన తర్వాత కూడా మీ పశువు కట్టకపోతే మీకు 500 రూపాయలు తిరిగి రైతుకు వెనకకు ఇచ్చేస్తామని, ఒకవేళ మగధూడ పుట్టినచో 250 రూపాయలు రైతుకు తిరిగి చెల్లిస్తామని, కనుక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పెయ్యదూడలు పుట్టడం ద్వారా భవిష్యత్తులో రైతుకు పాల దిగుబడి పెరిగి అధిక ఆదాయాన్ని పొందే మంచి అవకాశం ఉందని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీనివాసగుప్త, బెలుగుప్ప పశువైద్యాధికారి డాక్టర్ ఏ. రమేష్, పాల్వాయి పశువైద్యాధికారి డాక్టర్ మంజునాథ్, కృషి విజ్ఞాన కేంద్రం పశు వైద్య సహాయ శాస్త్ర చికిత్సకులు డాక్టర్ హరిణి, వెటర్నరీ అసిస్టెంట్ అశోక్, పశుసంవర్ధక సహాయకులు మారుతి, మేటి ఎర్రిస్వామి, వంశీ, సుదర్శన్, చంద్ర, విజయ్ కుమార్, సుధాకర్ నాయక్, అనిల్, మజ్జిగ ఎర్రి స్వామి, రవికుమార్, శ్రీరంగపురం మారుతి, గోపాలమిత్ర పెద్దన్న, ఆఫీస్ సభార్డినేట్ ఉమాదేవి, రైతులు తదితరు పాల్గొన్నారు.



# నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పురపాలక సంఘం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నేడు బుధవారం ఉదయం 10:30 గంటలకు ఏర్పాటు చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్ రెడ్డి మంగళవారం ప్రకటన లో పేర్కొన్నారు.కావున ఈ సమావేశానికి కౌన్సిల్ సభ్యులు అందరూ హాజరుకావాలని ఆయన తెలిపారు.

### గుమ్మగట్ట ఆరోగ్య కేంద్రంలో

## 'స్టాప్ డయేరియా'పై అవగాహన

**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** గుమ్మగట్ట పరిధిలోని ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి డా. రమేశ్ ఆధ్వర్యం లో 'స్టాప్ డయేరి యా' కార్యక్రమం గురించి అవగాహన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా. బాలాజి నాయక్ మాట్లాడుతూ 0నుండి 5సంవత్సరాల పిల్లలకు వచ్చే డయేరియా విరేచనాలు వల్ల కలిగే ప్రాణ నష్టంను అరికట్టాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, జూలై నెల 1వ తేది నుండి ఆగస్టు 31వ తేది వరకు వైద్య సిబ్బంది ఇంటింటా తిరిగి 0 నుండి 5సంవత్సరాల పిల్లలందరికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు ఇస్తారని, విరేచనాలు వచ్చినప్పుడు ఓఆర్ఎస్ పిల్లలకు ఇవ్వాలని, వాటి జాగ్రత్తలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మురలీధర్, సూపర్వైజర్లు జయమ్మ, బయమ్మ, ఎఎన్ఎంలు, ఎంఎల్హెచ్పిలు మరియు ఆశావర్కర్లు పాల్గొన్నారు.





### ఎన్.తిమ్మాపురం

# అంగన్‌వాడిలో 'గ్రాడ్యుయేషన్ డే'

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండల పరిధిలోని ఎన్ తిమ్మాపురం 1 ఎడబ్ల్యుసిలో గుత్తి ప్రాజెక్టు ఐసిడిఎస్ సిడిపిఓ ఎన్ ఢిల్లీశ్వరి ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. 5సంవత్సరాలు పైబడిన 5మంది పిల్లలను ఎంపిపి స్కూల్లో నమోదు చేశామని, 3సంవత్సరాలు పై బడిన పిల్లలను అంగన్‌వాడిలో 6మంది పిల్లలను నమోదు చేసుకున్నామని తెలిపారు. బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని, ఈనాటి పిల్లలే రేపటి పౌరులు అని ఎడబ్ల్యుసిలో కాన్వెంట్‌కు దీటుగా నర్సరీ, ఎల్‌కెజి, యుకెజి క్లాసులు జరుగుతున్నాయని విద్యతో పాటు ఎడబ్ల్యుసిలో పౌష్టికాహారాం అందిస్తున్నామని పిల్లల అభివృద్ధిలో కుంటుపడకుండా జరుగుతుందని పిల్లల తల్లులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ పుష్ప, పిల్లల తల్లులు, ఎడబ్ల్యుడబ్ల్యు, ఎడబ్ల్యుహెచ్ లు పాల్గొన్నారు.

## డాక్యుమెంట్స్ పోయినవి

**షేక్ అమీనా బి** w/o బాబా వాలి డి నం 1-51 ,చామలూరు, కడపలో నివసించు వారి అనంతపురం జిల్లా, తాడిపత్రి ఎస్.ఆర్.ఓ కి చెందిన డాక్యుమెంట్ నం. 835/2000 మరియు 836/2000లోని ఒరిజినల్ రిజిస్టర్డ్ లింక్ డాక్యుమెంట్ లూ గత వారం 10/06/2024 రోజున తాడిపత్రి టైలర్స్ కాలనీ నుండి ఫిన్‌కేర్ బ్యాంక్ వెళ్ళు దారి మధ్యలో పోగొట్టుకు పోయినాయి. ఎవరిలైనా దొరికిన ఈ క్రింది నెంబర్ కు తెలియజేయండి. సెల్ నెం : **9705825927**



## అంబేద్కర్ భవన నిర్మాణాన్ని సమీక్షించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

### డా. బాబా సాహెబ్ అంబేద్కర్ పుస్తక ఆవిష్కరణ

**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం 1వ వార్డు మాజీ కౌన్సిలర్ కత్తి నాగయ్య ఆధ్వర్యంలో గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అంబేద్కర్ భవన నిర్మాణ కార్యక్రమాన్ని శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం సమీక్షించడం జరిగింది. గత ప్రభుత్వం భవన నిర్మాణంలో నిర్లక్ష్యం చూపించారని భావన నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ వారు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను కోరడం జరిగింది. దానికి తగిన పనులను జరిగేలా చూస్తామని హామీ ఇచ్చి 22సంవత్సరాలుగా నివసిస్తున్న అక్కడి ప్రజలకు పట్టాలని కూడా ఇప్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. తరువాత బుద్ధుడి సన్నిధి కార్యక్రమంలో వారి సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు మరియు గుమ్మనూరు నారాయణ స్వామితో పాల్గొనడం జరిగింది. అనంతరం డా బాబాసాహెబ్ అంబేద్కర్ పుస్తక ఆవిష్కరణ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ 1వ వార్డు మాజీ కౌన్సిలర్ కత్తి నాగయ్య, కౌన్సిలర్ ఉడుదల ప్రభాకర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకటేష్, భాస్కర్, ఓబులేష్, శాంతి కుమార్, మస్తాన్, ఒకటో వార్డు ప్రజలు, కార్యకర్తలు, నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.




## ముగిసిన అవధూత శ్రీ ఎర్రితాత ఆరాధనోత్సవాలు

⏩ మొదటి పేజీ తరువాయి

మొక్కులు తీర్చుకున్నారు. స్వామి ఆలయం ప్రాణాంగంలో వేలాదిమంది భక్తులతో కిటికీటలాడింది దేవాలయం ముందర ఏర్పాటు చేసిన రకరకాల దుకాణాలు లో వచ్చిన భక్తులు కొనుగోలుతో పండగ వాతావరణం నెలకొంది అనంతరం సాయంత్రం ఐదు గంటలకు ఉట్ల పరుష నిర్వహించారు. అందులో భాగంగా స్తంభానికి బుదర అంటించడంతో స్తంభంపైనున్న స్వామి వారి ప్రసాదాన్ని దక్కించడం కోసం బుదర పూసిన స్తంభాన్ని యువకులు కలిసికట్టుగా ఒకరు పై ఒకరు ఎక్కుకుంటూ కిందికి పడుతూ చివరకు స్వామివారి ప్రసాదాన్ని అందుకోవడంతో ఉట్ల పరుష ముగుస్తుంది. ఈ ఉత్సవాల్లో ఉట్ల పరుష ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. ఈ కార్యక్రమాన్ని వేలాది మంది భక్తులు తిలకించడం జరిగింది. రాత్రి 8 గంటలకు శ్రీ మంజునాథ, శ్రీ ఆగులూరేశ్వర, శ్రీ ఆంజనేయ, శ్రీ మారెమ్మ దేవతా భజన బృందం వారిచే భజన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేక ఆకర్షణ శ్రీ ఎర్రితాత కోలాట బృందంచే కోలాట కార్యక్రమంలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ఆలయంలో ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ శివ పోలీసులతో బందోబస్తు నిర్వహించారు.




అనంతపురం మొదటి రోడ్డు కాశీ విశ్వేశ్వర కోదండ రామస్వామి దేవాలయంలో మంగళవారం సంకష్టహర చవతి సందర్భంగా ప్రత్యేక పూజలు. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు. భక్తుల బంగారమైన గణపయ్యకు కుడుముల ఆహారం, గరిక, సుగంధ పుష్పాలతో ప్రత్యేక అలంకరణ. ● అనంతపురం విద్య మేజర్ న్యూస్

## అనిల్... ఓ పర్యావరణ సైనికుడు!!

**అనంతపురం, మేజర్ న్యూస్ :**

మొక్కలు ఆయన ప్రాణం. పక్షులు ఆయన ఊపిరి. వృక్షో రక్షతి రక్షిత: అంటూ మన పెద్దలు ఏనాడో చెప్పారు. వాటిని మనం కాపాడితే అవి మనల్ని కాపాడతాయని. అయితే ఈ విషయం ఎంతో మందికి తెలిసినా కళ్లెదుటే మహా వృక్షాలను అడ్డంగా నరికేస్తున్నా అడ్డుకున్న దాఖలాలు కానీ, ప్రత్యేకంగా మొక్కలు నాటిన సందర్భాలు గాని చాలా అరుదు. ఇలాంటి సందర్భాల్లోనే కొందరు పక్షులు మొక్కలే ప్రాణంగా ఆహ్లాద, కలుషితం లేని పర్యావరణం కోసం హరిత సైనికులుగా మారుతున్నారు. వాటిని కాపాడుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. అలాంటి వారిపై 'మేజర్ న్యూస్' నిశిత పరిశీలన చేయగా అనంతపురానికి చెందిన డిస్కవర్ అనిల్ కుమార్ పేరు మారుమోగిపోతోంది.



నాటెంధుకు సిద్ధంగా ఉన్నా మొక్కలను చూపుతున్న పాఠశాల విద్యార్థులు



అమ్మతో కలిసి ఆనందంగా మొక్కలు నాటే కార్యక్రమంలో ఇలా...

### ఈ అనిల్ కుమార్‌కు సంబంధించిన మరిన్ని వివరాలను పరిశీలిస్తే...

మంచి ఉన్నతమైన కుటుంబంలో పుట్టిన ఈ డిస్కవర్ అనంతపురం అనిల్ కుమార్‌కు 'మేజర్ న్యూస్' పర్యావరణ సైనికుడు అంటూ నామకరణం చేస్తోంది. అందుకు సవాలక్ష ఉదాహరణలు చెప్పవచ్చు. గ్రీన్ ఆర్మీ పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పచ్చటి హరిత ప్రపంచం కోసం లక్షలాది మొక్కలను అక్కడ ఇక్కడ అనే తేడా లేకుండా అన్నిచోట్ల ప్రభుత్వ పాఠశాలల్లోనూ నాటించారు. ఎందరికో పండ్లు, పూల మొక్కలను ఉచితంగా అందించారు. ప్రతి ఒక్కరిలోనూ మొక్కలు నాటాలన్న చైతన్యాన్ని కలిగించారు. ఆ చిత్రాలను కూడా ఈ కథనంలో 'మేజర్ న్యూస్' పొందుపరుస్తోంది.

### కలుషిత ప్రియులపై గొడ్డలి పెట్టుగా యుద్ధం

160 మహా వృక్షాలను కాపాడిన గ్రీన్ ఆర్మీ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఎవరు కలుషితం చేసినా వారిపై తన పంజా విసిరేంత యుద్ధానికే కాలుదువ్వు తాడు. చెట్లను ఎక్కడైనా నరికినా, చెట్లకు ఎక్కడైనా మేకులు దింపినా, మొక్కలు నాటినట్లుగా తప్పుడు లెక్కలు చూపి ప్రభుత్వాన్ని మోసం చేసిన ఆయన దృష్టికి పోతే ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ 8431123456కు కాల్ చేస్తే తక్షణం స్పందిస్తున్నాడు. చెట్లను చంపితే ఎవరిని వదలడు వారిలో ప్రాయశ్చిత్తం కలిగే స్థాయికి తీసుకెళ్తాడు. మొక్కల పట్ల మహావృక్షాల పట్ల మూర్ఖంగా వ్యవహరించే వారి పట్ల జిల్లా ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసి ఫైన్‌లు, కేసులు కూడా పెట్టించి శిక్ష పడేలా చేయ డం గ్రీన్ ఆర్మీ ప్రత్యేకత. గ్రీన్ ఆర్మీ బృందం అనంత నగరం లో కలియ తిరిగి చెట్లకు కొట్టిన మేకులను తొలగించే మహత్తర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఒక్కటే కాదు ప్లాస్టిక్ నియంత్రణలోనూ, నకిలీ బ్లీచింగ్ పౌడర్ పైన తనదైన యుద్ధాన్ని చేసి సాధ్యమైనంత వరకు వాటి నియంత్రణకు పాటుపడ్డాడని చెప్పొచ్చు. ఇలా చెప్పుకుం టూ పోతే చాలానే ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా ఉన్నత అధికారులను అప్రమత్తం చేయడమే కాకుండా చిరు వ్యాపారులలో కూడా ( టెంకాయ వ్యాపారస్తులు) గడ్డితో తయారు చేసిన స్ట్రాలను సరఫరా చేసి వాటి వీటి ఉపయోగం వల్ల కలిగే ప్రయోజనాలు, నష్టాలను వివరిస్తున్నారు. ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగానే పానీ పూరి బండ్ల వారికి ప్లాస్టిక్ ప్లేట్లు గిన్నెలు తీసుకొని వాటి స్థానంలో ఆకుతో చేసిన ప్లేట్లు గిన్నెలు ఉచితంగా పంపిణీ చేసింది గ్రీన్ ఆర్మీ. ఇలా చెప్పుకుంటూ పోతే సేవలోను ఈయనకు ఈయనే సాటి. ఎందరో మున్సిపల్ కార్మికులకు, పేద విద్యార్థులకు, వృద్ధులు అనాధలకు తన చేతనైన సహాయం చేస్తూ అందరివాడిగా అందరి మదిలో తనకంటూ ఓ సుస్థిర స్థానాన్ని అనంతపురం అనిల్ కుమార్ సంపాదించుకోవడంపై 'మేజర్ న్యూస్' హర్షం వ్యక్తం చేస్తోంది.

చిన్నారులతో మొక్కలు నాటిస్తూ



### పక్షుల గూళ్లు పంపిణీ

మనిషి చేసిన పక్షి గూళ్ళతో అనంతపురాన్ని ప్రపంచ రికార్డుల్లోకి పక్షులు జీవించడం వల్ల కలిగే ఉపయోగాలను అన్ని వర్గాల ప్రజలకు వివరిస్తూ ఆ పక్షుల సంపదను పెంపొందించుకోవడానికి ప్రత్యేకమైన పక్షుల గూళ్లను తయారు చేయించి ఉచితంగా ఎందరికో పంపిణీ చేశారు. ఆ చిత్రాలను కూడా 'మేజర్ న్యూస్' ఈ కథనంలో పొందు పరుస్తోంది. 78000 పక్షి గూళ్ళు మనిషి చేసిన పక్షి గూళ్ళు ఉన్న ఏకైక నగరంగా అనంతపురాన్ని ప్రపంచ రికార్డులోకి ఎక్కించిన ఘనత అనంతపురం అనిల్ కుమార్ ది అని చెప్పవచ్చు. ఇప్పటివరకు డిస్కవర్ అనంతపురం గ్రీన్ ఆర్మీ సభ్యులు సుమారు 18 వేల మొక్కలు నాటి వాటిని చెట్లుగా మహావృక్షాలుగా మార్చారు.



పక్షులు ఉండడం వల్ల కలిగే ఉపయోగాలను అన్ని వర్గాలకు వివరిస్తూ చైతన్యం కలిగిస్తూ...



ఓ గ్రీన్ ఆర్మీ సభ్యుడు గీసిన చిత్రంలో ఇలా మొక్కల్ని పెంచుదాం ప్రకృతి మాతను కాపాడుదాం అంటూ

గడ్డి స్ట్రా లపై చిరు వ్యాపారులకు, స్థానిక ప్రజల్లో చైతన్యం కలిగిస్తూ



## కార్పొరేట్ విద్యాసంస్థలపై ప్రేమ వదులుకోలేకపోతున్న ఆర్ ఐ ఓ

### ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆర్ ఐ ఓ కార్యాలయం ఎదుట ధర్నా...

### ఆర్ ఐ ఓ వెంకటరమణ నాయక్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**




విద్య పేరిట యదేచ్ఛ దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలపై ఆర్ ఐ ఓ ప్రేమ వీడలేకపోతున్నారని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. మంగళవారం ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్బి, బీసీ ఎస్టీ ఎస్సీ మైనార్టీ విద్యార్థి సమైక్య, వీఎన్ఐవి ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఆర్ఐఓ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుల్లాయి స్వామి, ఎస్ ఎఫ్ ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతురు పరమేష్, ఏ ఐ ఎస్ బి జిల్లా కార్యదర్శి పృథ్వి, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమైక్య రాష్ట్ర నాయకులు సురేష్, వి ఎన్ ఐ వి జిల్లా కార్యదర్శి వినోద్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా గతంలో ఉన్న ఫీజుల కన్నా ఈ సంవత్సరం 50 శాతం ఫీజులు పెంచడం జరిగిందని.. ఏ ఒక్క కళాశాలలో కూడా ఫీజు పట్టిక ఉంచడం లేదన్నారు. పుస్తకాలు విక్రయిస్తున్నారని ఆధారాలు చూపుతున్న ఆర్ ఐ ఓ కనీసం ఫోన్ కూడా ఎత్తెందుకు ఇష్టపడడం లేదన్నారు. ఎస్ఆర్ కళాశాలలో పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న సందర్భంగా కళాశాల దగ్గరికి చేరుకున్న ఆర్ ఐ ఓ సిబ్బంది కళాశాలకు సంబంధించిన అకౌంటెంట్ గదికి తాళం వేసి సీజ్ చేశారు. అనంతరం నారాయణ కళాశాలలో పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్నారని సమాచారం ఉన్నప్పటికీ విద్యార్థి సంఘాలుగా కళాశాలకు చేరుకున్న సందర్భంగా మీరు వెళ్ళండి మేము వస్తామని చెబుతూనే ఆర్ఐఓ ఆఫీస్ సిబ్బంది కొంత దూరం వరకు వచ్చి అక్కడ నుంచి వెనుక తిరిగి వెళ్లి, ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకున్న ఆర్ ఐ ఓ నారాయణ విద్యాసంస్థలకు ఆర్ ఐ ఓ తొత్తుగా మారారని వెంటనే ఆర్ఐవో వెంకటరమణ నాయక్ ను సస్పెండ్ చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు హనుమంతు,నరసింహ యాదవ్,అంజి,వెంకటరమణ నాయక్, ఉమా,వంశి ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సిద్దు,శివా,చంద్ర, సోము, వీఎన్ఐవి నాయకులు లక్ష్మీపతి నాయక్ విద్యార్థి నాయకులు హరీష్, ఆనందు,బాబు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ సంబరాలు

కదిరి (అమడగూరు), మేజర్ న్యూస్ : అంగన్వాడి కేంద్రాలు చిన్నారులకు దేవాలయాలు వంటివని సిడిపిఓ వరలక్ష్మి పేర్కొ న్నారు. మంగళవారం మండల పరిధిలోని అమడగూరు సెక్టర్ పరిధిలోని గ్రామాలైన అన్ని అంగన్వాడి కేంద్రాల్లో సిడిపిఓ వరలక్ష్మి ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ సంబరాలు అత్యంత వైభవం గా నిర్వహించారు. అందులో భాగంగా అంగన్వాడి కేంద్రాల్లో చదు వుకుంటున్న చిన్నా రులకు పోషకాహారంతో పాటు, చిన్నారులను ఆటపాటలతో అలరించేందుకు వారికి తగిన ప్రోత్సా హక, బహుమతులతో పాటు, అంగన్వాడి కేంద్రాలకు వచ్చే విధంగా చిన్నారులను ప్రోత్స హించేందుకు గ్రాడ్యుయేషన్ కార్యక్రమం నిర్వహించినట్లు ఆమె తెలిపారు. అలాగే అంగన్వాడి కేంద్రాల ద్వారా పూర్వపు విద్యను చిన్నారులకు అందించడం ద్వారా ఉన్నత విద్యను చదవడానికి అంగన్వాడి కేంద్రాలు దోహదపడతాయన్నారు. ప్రతి తల్లిదండ్రులు చిన్నారులను అంగన వాడి కేంద్రాలకు పంపాలని ఆమె తెలిపా రు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో సూప ర్వైజర్ గంగా దేవి, అంగన్వాడి కార్యక ర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ సెస్ బకాయిలు చెల్లించాలి

### – గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమా



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : గ్రంథాలయాల ఉనికి, అభివృద్ధి, పాఠకులకు అవసరమైన సౌక ర్యాల కల్పన కోసం పం చాయతీ నుండి రావాల్సిన గ్రంథాలయ సెస్ బకాయి లు, సత్వర సత్వరమే గ్రంథాలయ కార్యాలయానికి జమ చేసేలా చర్యలు తీసు కోవాలని గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమా మంగళవారం ఎంపీ డీవో జీఎన్ఎస్ రెడ్డిని కోరారు. మండల పరిధిలోని అన్ని పంచాయతీల నుండి ప్రతి ఏటా తమకందాల్సిన గ్రంథాలయ సెస్ సక్రమంగా జమ కాకపోవడంతో తీవ్ర ఇబ్బం దులు పడుతు న్నామన్నారు. మండలంలోని పంచాయతీల నుండి లక్షలాది రూపా యలు జమ కావాల్సి ఉందన్నారు. ప్రజలు పంచాయతీకి చెల్లిం చిన ఇంటి పన్ను నుండి రావాల్సిన తమ వాటాను సత్వ రమే అందించేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. గ్రంథాల యాల అభివృద్ధి, పాఠకులకు అవసర మైన పుస్తకాలు, దినప త్రికలు కొనుగోలుకు, సిబ్బంది జీతభ త్యాలకు వీటిని వినియోగించడం జరుగుతుందని తెలిపారు. పంచాయ తీలలో పేరుకుపోయిన తమ బకాయిలు సత్వరమే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అనంతపురము అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్‌ను మంగళవారం ఆయన నివాసంలో కలసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయన్నారు. పోయిన ప్రభుత్వం కార్మికుల మధ్యలో చీలికతెచ్చి పారశుద్ధ్య కార్మికులకు ఓక వేతనం ఇంజనీరింగ్ కార్మికులకు ఒక వేతనం ఇచ్చిందన్నారు. పారశుద్ధ్య కార్మికులతో పాటు ఇంజనీరింగ్ కార్మికులకు కూడా వేతనాలు ఇవ్వాలన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు ఇవ్వాలన్నారు,పారశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులు ఇంటి బాడుగలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని వారికి వెంటనే ఇంటి స్థలం ఇచ్చి మున్సిపల్ కాలనీలు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిరంజీవి, జిల్లా సమితి సభ్యులు నాగరాజు, వేణుగోపాల్, శివకృష్ణ, కుళ్ళాయ్ రెడ్డి, రఫీ, ఎర్రప్ప, అసేన్, రామాంజనేయులు, పక్కీరప్ప, లక్ష్మీ,నాగభూషణ పాల్గొన్నారు.



# అతిసార నియంత్రణకు విస్తృత చర్యలు చేపట్టాలి

### – వైద్యాధికారి డాక్టర్ పి.వి అనికేత్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఉధృతి అతిసార నియంత్రణ లక్ష్యంగా క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్య సిబ్బంది చర్యలు చేపట్టాలని వైద్యాధికారి డాక్టర్ పి.వి అనికేత్ తెలిపారు. మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పి.వి పనికేత ఆధ్వర్యంలో ఉధృతి డయేరియా నియంత్రణ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ఎంఎల్‌హెచ్‌పి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల కు స్టాప్ డయేరియాల్ క్యాంపెయిన్ పై అవగాహన కల్పించారు. జీరో నుంచి అయిదు సంవత్సరాల చిన్నారులు తొందరగా ప్రతిసార వ్యాధికి గురవుతారని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్యం పరిధిలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి 0 నుంచి 5 సంవత్సరాలలోపు పిల్లలను గుర్తిం చి వారికి రెండు ఓ ఆర్ ఎస్ పాకెట్లు, 14 జింక్ టాబ్లెట్స్ ఇవ్వాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత, మంచినీటిపై గ్రామస్తులకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఉధృతి అతిసార నియంత్రణ కార్యక్రమం జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకు కొనసాగుతుందని గుర్తు చేశారు. అతిసార వ్యాధి లక్షణాలు, చికిత్స విధానాలను ఆరోగ్య సిబ్బందికి వివరించారు. ఆరోగ్య విద్యా బోధకులు యు. వెంకట రమణ మాట్లాడుతూ ఓ ఆర్ ఎస్ తయారు చేసే విధానం, పరిసరాల పరిశుభ్రత, చేతులు శుభ్రం చేసుకోవడం లాంటివాడిపై ప్రాసెస్ ప్రదర్శన చేసి చూపించారు. ఉధృతి అతిసార నియంత్రణలో భాగంగా గత అంగన్వాడీ కేంద్రంలో ఓ ఆర్ ఎస్, జింక్ కార్నర్ ని ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ప్రతి అంగన్వాడి కార్యకర్త తల్లులకు, బిడ్డ సంరక్షకులకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి వ్యక్తిగత పరిశు భ్రత, పరిసరాల పరిశుభ్రత, చేతుల పరిశుభ్రత పట్ల పూర్తి అవగాహన శిక్షణ రూపంలో కల్పించాలని తెలిపారు. గ్రామాల్లో ప్రజలందరూ బహిరంగ మల విసర్జన విడనాడి వ్యక్తిగత మరుగు దొడ్డిని తప్పనిసరిగా వినియోగించుకునే విధంగా ప్రజలను అప్రమత్తం చేయాలని చెప్పారు. సురక్షితమైన మంచినీటి సరఫరా చేయడానికి అనుగుణంగా ప్రతి గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంక్ ప్రతిరోజు లోని నేషన్ చేయాలని, ఏఎన్ఎం, ఎం ఎల్ హెచ్ పి రేసి డ్యూయల్ క్లోరిన్ పరీక్ష క్రమం తప్పకుండా నిర్వహించాలని, క్లోరినేషన్ పరీక్ష చేసే విధానాన్ని డెమో రూపంలో వివరించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ ఈఓ గోవిందు, సూపర్వైజర్ నాగరత్న, ఆరోగ్య సహాయకులు ఎం. ప్రసాద్ రావు, ఎం ఎల్ హెచ్ పి , ఏఎన్ఎం లు , ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే యామిని బాల..



**గార్లదిన్నె మేజర్ న్యూస్:** రోడ్లు భవనాలు, మౌలిక వసతులు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని సింగనమల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే యామిని బాల మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే యామిని బాల మాట్లాడుతూ... రాష్ట్ర అభివృద్ధిలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి భాగస్వాములు కావడం హర్షించదగ్గ విషయం అన్నారు.

## పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తు చేసుకోండి..

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలో తోటలు పెంచుకొని రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో వరలక్ష్మి, ఏపీఓ సుధాకర్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ప్రతి గ్రామ పంచాయతీ లోను కూలీలకు పనులు కల్పించి కూలీ ల శాతాన్ని పెంచాలి మండలానికి కేటాయిం చిన టార్గెట్ల ప్రకారం కూలీలకు పని కల్పిం చాలి జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరిని పనికి రప్పించి వంద రోజులు పూర్తి అయ్యే టట్లు చూడాలన్నారు. అదేవిధంగా ప్రతి కూలీకి రూ.300లు రోజుకు కూలి పడే విధంగా పని చేయించాలి, 2024-25 ఆర్థిక సం వత్సరానికి పండ్ల తోటల పెంపకానికి రైతుల నుండి అప్లి కేషన్లు తీసుకొని ఎస్టి మేట్లు తయారు చేయాలి టెక్నికల్ అసిస్టెంట్లు, క్షేత్ర సహాయకులకు ఫీల్డ్ అసిస్టెంట్లకు ఏపీ సుధాకర , ఈసీ ఆంజనేయులు అవగా హన కల్పించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు చంద్రారెడ్డి, రాజేంద్ర, రాజారెడ్డి, హనుమం త్ రెడ్డి , నాగ ముని, క్షేత్ర సహాయ కులు, ఫీల్డ్ అసిస్టెంట్లు కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేయండి..

### –జనసేన రాప్తాడు ఇంచార్జి సాకే పవన్ కుమార్



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేసేలా అధిక నిధులు మంజూరు చేయా లని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను రాప్తాడు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి సాకే పవన్ కుమార్ కోరారు. ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్ప డిన తర్వాత మొదటిసారి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ఆయన మంగళవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గత ఐదేళ్ళ వైసీపీ హయాంలో రాప్తాడు నియోజకవర్గం అభివృద్ధి కుంటుపడిందని, ప్రత్యేక దృష్టి సారించాలని సాకే పవన్ కోరారు. ఈసందర్భంగా గ్రామాల్లో ఉన్న సమస్యల గురించి చర్చించి వాటికి పరిష్కారాలను త్వరలోనే మన కూటమి ప్రభుత్వంలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారన్నారు. త్వరలోనే నియోజకవర్గంలోని నాయకు లు, కార్యకర్తలను కలుస్తానని తెలియజేశారని తెలిపారు.

## జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయండి..



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు ఆయన సందర్భంగా కొత్త జిల్లాలకు ప్రభుత్వ భవనాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర రైతు సంఘం నాయకుడు అడపాల వేమనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో జిల్లాల పునర్విభజన లో భాగంగా నూతనంగా ఏర్పడిన జిల్లాలకు ప్రభుత్వ భవనాలు కరువయ్యాయన్నారు. ప్రస్తుతం పుట్టపర్తి సత్యసాయి జిల్లా లో ప్రభుత్వ కార్యాలయాలు లేవని సత్యసాయి ట్రస్టు దయాదాక్షిణంతో సుమారు 100 వరకు ప్రభుత్వ కార్యాలయాలు సమకూర్చారని పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయం కూడా సత్యసాయి సంస్థకు చెందినది అన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భూములు పేదల భూములు ఆక్రమించి ఆ పార్టీ కార్యాలయాలు నిర్మించారని వాటికి దాదాపుగా రాష్ట్రం మొత్తం మీద వందల కోట్లు ఖర్చు చేశారని వాటిని ప్రస్తుత ప్రభుత్వం కూల్చకుండా ప్రభుత్వ భవనాలుగా వినియోగించుకోవాలని కోరారు. ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ కార్యాలయాలకు నూతన భవనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- మున్సిపల్ కమిషనర్ రామ్‌కుమార్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రజలందరూ కూడా సీజనల్ వ్యాధుల పట్ల తప్పక అప్రమత్తంగా ఉండి తమ ఆరోగ్యమును పదిలం చేసుకోవాలని మునిసిపల్ కమిషనర్ రామ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పలు విషయాలను వారు తెలియజేస్తూ ప్రస్తుతం జిల్లాలో డయేరియా అనే వ్యాధి రావడం జరుగుతోందని, డయేరియా అనగా వాంతులు, బేదులు అధికంగా కావడం అని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ, ఇంటిని కూడా పరిశుభ్రం చేసుకోవాలన్నారు. బయట పెట్టే తొట్టిలో నీరు నిల్వ ఉండరాదని, ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలనే తెలిపారు. తాగునీటిని వేడి చేసి, చల్లార్చి ,తాగాలని తెలిపారు. బయట ఫాస్ట్ ఫుడ్ను తినే అలవాటును చాలా తగ్గించుకోవాలని తెలిపారు. ఎప్పటికప్పుడు చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలి అని, లేనియెడల అనారోగ్యం చోటుచేసుకునే అవకాశం ఉందని తెలిపారు. వేడిగా ఉండే ఆహారాన్ని మాత్రమే భుజించడం వల్ల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని తెలిపారు. సాధ్యమైనంతవరకు ఇంటిలోని ఆహారాన్ని మాత్రమే తినేలా అందరూ అలవాటు చేసుకోవాలని తెలిపారు. వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు ప్రభలు తాయని, ప్రజలు ముందస్తుగా జాగ్రత్తలు పాటించాలని, వైద్యుల యొక్క సలహా సూచనలు తప్పక అమలు చేయాలని తెలిపారు. దోమల నివారణ పై దోమతెరలు వాడుట, వేపాకు పొగను వేసుకొనుట లాంటివి చేసినప్పుడు అనారోగ్యాలు దరిదాపున చేరవు అని తెలిపారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలలో డయేరియా కేసులు ఉండడం జరుగుతోందని, సంబంధిత వైద్యులు కూడా ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. ఇప్పటికే తాము పట్టణంలోని పలు వార్డులలో పారిశుధ్యం పైన ప్రత్యేక దృష్టిని సాధించడం జరిగిందని తెలిపారు. ఏ వార్డులోనైనా సరే చెత్తాచెదారం ఉన్న యెడల పురపాలక కార్యాలయమునకు సమాచారాన్ని అందించిన, తక్షణమే చర్యలు తీసుకోబడునని తెలిపారు. బేదులు, వాంతుల వల్ల కలిగే ప్రాణనష్టాన్ని ఆపుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓ ఆర్ ఎస్ ను తప్పక సేవించాలని జింక్ కార్నర్ తో ఇప్పుడు నీళ్ల విరోచనాలు మటుమాయం అవుతాయని తెలిపారు. విరోచనాలు మొదలైన వెంటనే ఓఆర్ఎస్ ను సాగించాలని తెలిపారు. కుటుంబంలోని చిన్నపిల్లల పట్ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ప్రత్యేకమైన శ్రద్ధను తప్పక కనబరచాలని తెలిపారు. కావున పట్టణంలోని 40 వార్డుల ప్రజలు అనారోగ్యం వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోనూ, పట్టణ ప్రభుత్వ ఆసుపత్రులలోనూ విరి వెంటనే వైద్య చికిత్సలు పొందాలని వారు సూచించారు.

# తప్పిపోయిన తల్లిని కుటుంబ సభ్యులకు అప్పగించిన రైల్వే పోలీసులు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా తాటి గుంటపాల్యానికి సంబంధించిన 60 సంవత్సరాల రెడ్డమ్మ నాలుగు సంవత్సరాల క్రిందట రైలులో తప్పిపోయింది. ఈ విషయాన్ని కుమారుడు గురు శేఖర్ ఈనెల 24వ తేదీన ధర్మవరం పోస్టులో ఆపరేషన్ డిగ్నిటీ దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా రైల్వే ఆర్పిఎఫ్సిఐ బోయ కుమార్ మాట్లాడుతూ ఇదే రోజు ఆర్పీఎఫ్ పోలీసులు ఈ కేసును చేదించడానికి తీవ్ర ప్రయత్నాలు చేయడం జరిగింది అని, రైలు నెంబర్ జీరో 07656 తిరుపతి- గుంతకల్లు ప్యాసింజర్ లో ఆర్ఎంసి నెంబర్ 2024062405917 గా నివేదించబడింది అని తెలిపారు. కుమారుడు గురు శేఖర్ ఆ ప్యాసింజర్ రైలులో తన తల్లి తప్పిపోయింది విషయాన్ని తెలుపుతూ, రైల్లో ఉన్నట్టు తెలపడం జరిగిందని, సమాచారం అందుకున్న వెంటనే ఏఎస్ఐపిఎఫ్ వెంకటరావు తన సిబ్బందితో కలిసి ధర్మవరం రైల్వే స్టేషన్ వద్ద రైలు వచ్చే సమయానికి రావడం జరిగిందన్నారు. తదుపరి ఆ రైలు నుండి ఆ మహిళను రక్షించి కుమారుడు గురు శేఖర్ కు సమాచారాన్ని అందించడం జరిగింది అని తెలిపారు.మహిళను రెడ్డమ్మ గా గుర్తించి 24వ తేదీ రైల్వే కాలమాన ప్రకారం 18 గంటలకు ధర్మవరం పోలీస్టేషన్లో అప్పగించడం జరిగిందన్నారు. గురు శేఖర్ తెలిపిన మేరకు తన తల్లి నాలుగు సంవత్సరాల క్రితం కుటుంబ సభ్యులకు చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయిందని తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫోటో ప్రకారం చర్యలు తీసుకున్నారు. ఆ ఫోటోను ఆధారంగా చేసుకుని రెడ్డమ్మను పట్టుకోవడం జరిగిందని తెలిపారు. నాలుగు సంవత్సరాలు తర్వాత తన తల్లి రెడ్డమ్మ కనబడడంతో ఆనందము ఉపశమనముతో పొంగిపోయారు. తన తల్లిని రక్షించడంలో ధర్మవరం ఆర్ పి ఎఫ్ అధికార, సిబ్బంది బృందం చేసిన కృషిని వారు అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఒక తల్లిని కుమారుని చెంత చేర్చుటలో ధర్మవరం ఆర్పిఎఫ్ పోలీసులు సమర్థవంతమైన ప్రతిస్పందన అంకితభావం ప్రభావానికి ఉదాహరణగా చెప్పవచ్చు. ఇప్పటికే పలు కేసులు మానవతా దృక్పథంతో రైల్వే చట్టం ప్రకారం ఎన్నో మంచి పనులు చేస్తూ ప్రయాణికుల వద్ద ధర్మవరం ప్రజల వద్ద మంచి గుర్తింపు పొందడం జరిగింది. ఒక తల్లిని కుమారుని చెంతకు చేర్చడంలో రైల్వే పోలీసులు చేసిన కృషిని పట్టణ ప్రజలు, రైల్వే ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గుడి నిర్మాణానికి దాతల సహకారం ఎంతో అవసరం

**- స్వయంభు వరసిద్ధి వినాయక ఆలయ కమిటీ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని యాదవ వీధిలో గల స్వయంభు వరసిద్ధి వినాయక గుడి పునర్నిర్మాణమునకు దాతల సహాయ సహకారం ఎంతో అవసరమని ఆలయ కమిటీ అధ్యక్షులు మాల గుండ్ల మల్లికార్జున, కార్యదర్శి రమణారెడ్డి, కోశాధికారి పిన్ను సురేష్ బాబు, ఉపాధ్యక్షులు కోటి వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో గుడి రెండున్నర సెంట్లు స్థలములో ఉండేదని, స్థల ప్రభావం తక్కువగా ఉన్నందున 10సెంట్లు అక్కడే కొనుగోలు చేయడం జరిగిందన్నారు. 350మంది ప్రస్తుతం దాతల సహాయ సహకారంతో గుడి నిర్మాణపరులు జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికీ ఒక కోటి 60లక్షల రూపాయలు వివిధ దాతల ద్వారా ఆలయానికి అందడం జరిగిందన్నారు. గుడికి అదనపు స్థలము కొరకు 80లక్షలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. మూడు కోట్ల రూపాయలతో అత్యంత వైభవంగా భక్తాదులు కోరిక మేరకు నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దాతలు మరింత సహాయ సహకారాలు అందిస్తే, ఒక సంవత్సరము లోపు ఆలయాన్ని పూర్తిగా నిర్మాణం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెలలో 20మంది దాతలు రూ.25,116లు చొప్పున ఆలయానికి చెక్కు/నగదు రూపేనా అందించడం జరిగిందన్నారు. ఈ గుడి నిర్మాణం దాదాపుగా ఒకటిన్నర సంవత్సరం నుంచి జరుగుతోందని వారు తెలిపారు. ఈ గుడికి నిర్మాణ దాతలుగా ధర్మవరం పట్టణవాసులే దాతలుగా వచ్చి, సహాయ సహకారాలు అందించడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. కావున గుడి నిర్మాణంలో ఇంకను డబ్బు కావాల్సి ఉందని, ఆసక్తి గల దాతలు గుడి నిర్మాణానికి సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు.

# విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల సమస్య పరిష్కారం

**-మంత్రి సత్య కుమార్‌ను అభినందించిన రైతులు**



**ధర్మవరం మేజర్ న్యూస్..** ఎన్నో ఏళ్లుగా ఉన్న విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ సమస్యను పరిష్కరించినందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ కు రైతులు ధన్యవాదాలు తెలిపారు. ధర్మవరం రూరల్ లోని దర్శనమల గ్రామానికి చెందిన కొందరు రైతులు తమ పొలాల్లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మంజూరు కోసం గత ప్రభుత్వ హయాంలో దరఖాస్తు చేసుకున్నారు. అయితే విద్యుత్ అధికారులు ట్రాన్స్ఫార్మర్ ఇచ్చినప్పటికీ దానికి సంబంధించిన కండక్టర్లు , విద్యుత్తు లైను అమర్చకపోవడం వల్ల రైతులు ఎంతో ఇబ్బంది పడ్డారు. ఈ విషయంపై గత ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధులు, విద్యుత్ అధికారులు చుట్టూ ఎన్నోసార్లు రైతులు కాళ్ళరిగేలా తిరిగారు. ఆలోగా ఎన్నికలు అయిపోయి కొత్త ప్రభుత్వము వచ్చినప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో వారు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి దృష్టికి తమ సమస్యను తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మంత్రివర్యులు విద్యుత్ శాఖ సీఎండితో మాట్లాడి ఆ రైతుల సమస్యను వారం లోగా పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. తమ సమస్యను చెప్పిన వెంటనే పరిష్కరించిన మంత్రి సత్య కుమార్ కు రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎన్నో సంవత్సరాల సమస్య గంటలో పరిష్కారం

**-మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవ ప్రశంసనీయం**





**ధర్మవరం మేజర్ న్యూస్...** ఎన్నో ఏళ్లుగా అపరిశుభ్రతతో తాండ విస్తున్న జట్కా స్టాండ్ శుభ్రం చేశారు. ధర్మవరంలోని రద్దీ ప్రాంతమైన అంజుమన్ సర్కిల్ రోడ్ లోని జట్కా స్టాండ్ వద్ద చెత్త ఉండడంతో ఆవులు, పందులు సంచరిస్తూ చాలా అపరిశుభ్రంగా మారింది.ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయం విజయవాడ పర్యటనలో ఉన్న మంత్రివర్యులు సత్యకుమార్ దృష్టికి పలువురు తీసుకెళ్లారు. దీంతో సత్య కుమార్ వెంటనే స్పందించి మునిసిపల్ కమీషనర్ చెప్పి మున్సిపాలిటీ కార్మికులతో శుభ్రం చేయించారు. ఎన్నో సంవత్సరాలుగా ఉన్న ఈ సమస్యను మంత్రి సత్య కుమార్ కేవలం ఒక గంటలోనే పరిష్కరించారని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను విన్న వెంటనే పరిష్కరించే ప్రజా ప్రతినిధి ధర్మవరానికి దక్కడం తమకెంతో ఆనందాన్నిస్తోందని పట్టణవాసులు హర్షం వ్యక్తం చేశారు.

# ఎమర్జెన్సీ చరిత్రలో ఒక చీకటిపాలన



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఇందిరా గాంధీ అధికార దాహానికి 1975వ తేదీ అర్ధరాత్రి ఎమర్జెర్సీ విధించి దేశంలో చీకటి పాలనకు తెర లేపారని బిజెపి జిల్లా అధ్యక్షులు జియం శేఖర్ అన్నారు. ఎమర్జెన్సీ వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం గోరంట్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన ప్రసంగించారు. కేవలం ఇందిరా గాంధీ ఎన్నిక చెల్లదని అలహాబాద్ కోర్టు ఇచ్చిన తీర్పును అపహాస్యం చేసే విధంగా నాటి కాంగ్రెస్ వ్యవహరించిన తీరును దేశ ప్రజలందరూ ముక్త కంఠంతో వ్యతిరేకించారని అన్నారు. నాటి చీకటి పాలనను వ్యతిరేకించిన వాజపేయి, జయప్రకాశ్ నారాయణ, ఎల్‌కె అద్వానీ లాంటి ఎందరో విపక్ష నాయకులను, లక్షలాది మంది ప్రజలను అరెస్టు చేసి అనేక రోజులు జైలులో ఉంచిన ఇందిరా గాంధీ ప్రజాస్వామ్యాన్ని అణచివేసింది అని అన్నారు. ఎమర్జెన్సీ సమయంలో పౌర హక్కులు పూర్తిగా హరించి వేయబడ్డాయి. పత్రికా స్వేచ్ఛ ను పరిమితం చేసారు. ఇందిరా గాంధీ కుమారుడు సంజయ్ గాంధీ రాజ్యాంగేతర శక్తిగా అవతరించి అధికారం చెలయించాడు అని అన్నారు. ఈ సందర్భంగా నాటి ఎమర్జెన్సీ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్న కెంపుల లక్ష్మీనారాయణ నాటి పరిస్థితులను వివరించారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన ఆయనకు జిల్లా అధ్యక్షులు జియం శేఖర్ ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయోజక రమణమూర్తి, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ భక్తవత్సలం బిసి రెడ్డి, లెక్చరర్ శ్రీనివాసులు, బిజెపి నాయకులు మేదర శ్రీనివాసులు. ఈశ్వర్ రెడ్డి, శంకర్ రెడ్డి, ముంతాజ్, లక్ష్మీదేవి, రామాంజనేయ, హరీష్, లక్ష్మీనారాయణ, కాచర్ల హరీష్, నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు జింక, చంద్ర, సాకే ఓబ్లేస్, బసవరాజు, నీరు గడ్డి వేణుగోపాల్, ఎంపిటిసి చంద్ర, జనసేన నాయకులు సంతోష్, సురేష్, చిలకలూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక, కర్షక భవన నిర్మాణ పనులను పరిశీలించిన గేయానంద్



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా విమానాశ్రయం ఎదురుగా సిపిఎం నిర్మించ తలపెట్టిన సిపిఎం కార్యాలయ భవనాన్ని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ మంగళవారం పరిశీలించారు. మంగళవారం ఆయన పుట్టపర్తికి విచ్చేసిన సందర్భంగా కార్మిక కర్షక కార్యాలయ భవనాన్ని గత సంవత్సరం నుండి చేపట్టిన పనులు, ఏ స్థాయిలో ఉన్నవో పరిశీలించి, పూర్తి అయిన పనుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పేదల కోసం, బడుగు జీవుల కోసం పరితపించే పార్టీ సిపిఎం అని ఆ పార్టీ జిల్లా కార్యాలయం ఏర్పాటుకు ఎంతోమంది పార్టీ అభిమానులు ,కార్య కర్తలు, నాయకుల కృషితో తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించడం తో నేటికి ఒక రూపం వచ్చిందని, దీనిని అందంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీదేనని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయండి



కదిరి, మేజర్ న్యూస్ : మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు జులై 7న ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం వరంగల్లో లక్షలాది మంది మాదిగలతో మాదిగల ఆత్మ గౌరవ కవాతు, బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఎంఈఎఫ్ నాయ కులు తెలిపారు. ఈ సభను జయప్రదం చేయటంలో భాగంగా మంగళవారం కదిరి నియో జకవర్గ మండల ఎస్సీ హాస్టల్ లో ఎం ఈ ఎఫ్ శ్రీసత్య సాయి జిల్లా అధ్యక్షులు నాగేంద్ర నాథ్ మాదిగ సమా వేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జులై 7న వరంగల్ లో జరిగే మాదిగల ఆత్మగౌరవ కవాత కు సభకు నియో జకవర్గం లోని ప్రతి గ్రామం నుండి యువత విద్యార్థులు పెద్ద ఎత్తు న తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యా ర్థులు వీరాంజనే యులు, భాస్కర్, అమర్, సతీష్, నారాయణ, వివేక్, రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన ఏడీఏ



నల్లచెరువు, మేజర్ న్యూస్ : కదిరి వ్యవసాయ శాఖ ఏడిఏ సత్య నారాయణ మంగళవారం మండలంలో పర్యటించారు. కమ్మవారిపల్లి సమీపంలో గల మొక్క జొన్న పంటను పరిశీలించి, రైతుకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. మొక్క జొన్న పంటకు సంభవించే కత్తెర పురుగు నివారణ చర్యలపై అవగా హన కల్పించారు. అనంతరం మండల కేంద్రంలోని కార్యా. లయంలో వ్యవసాయ శాఖ సిబ్బంది తో సమావేశం నిర్వహిం చారు. పీఎం కిసాన్ నమోదు ప్రక్రియ విధి విధానాలపై సిబ్బం దితో చర్చిం చారు. విత్తన వేరుశనగ పంపి ణీ పై వివరాలు తెలుసు కున్నారు. మండల వ్యవసాయా ధికారిణి భారతి, అర్బికే సిబ్బంది, రైతులు తది తరులు పాల్గొన్నారు.

## జూలై 2న బహిరంగ వేలం

నల్లచెరువు, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాలపాటి దిన్నె శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణం లో శ్రావణమాసంలో టెంకాయలు, పూజ సామాగ్రి, పూల మాలలు, విడిపూలు, పార్కింగ్ రుసుము వసూలు చేసే హక్కు లు ఒక నెల పాటు పొందే హక్కుల కోసం జూలై 2న ఉన్నతా ధికారుల ఆదేశాల మేరకు బహిరంగ వేలంపాట నిర్వహి స్తున్నమని కార్య నిర్వహణ అధికారి రవీంద్ర రాజు తెలిపారు. వేలం పాటలో పాల్గొనద లచిన వారు రూ.20 వేలు ధారావత్తుగా చెల్లించాలన్నారు.

# చిత్రావతి నది ఒడ్డున చెత్త, చెదారం..

### – పట్టించుకోని అధికారులు

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : సత్యసాయి నడయాడిన చిత్రావతి నది పరివాహక ప్రాంతాన్ని స్థానికులు వ్యర్థ పదార్థాలు చెత్తాచెదారం వదిలేయడం పట్ల భక్తులు పర్యాటకులు ఇబ్బంది పడుతున్నారు. చిత్రావతి సుందరీకరణ కోసం, నది మధ్యలో నిర్మించిన చెక్ డ్యామ్ కు ప్రభుత్వం సుమారు 15 కోట్ల వరకు వ్యయం చేసింది. నది పరివాహక ప్రాంతంలో పర్యాటకులను అహల్లాద పరిచే విధంగా అభి వృద్ధి చేయాలని ఒకవైపు ప్రభుత్వం అధికారులు రాజా ప్రతినిధులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నరు. మరోవైపు స్థానికులు తమ ఇండ్లలోని వ్యర్థాలను నది ఒడ్డున పారవేయడం జరుగుతోంది. పుట్టపర్తి కి వచ్చే దేశ విదేశీ భక్తులు పర్యాటకులు చిత్రావతి నదిని పవిత్రంగా భావిస్తూ స్వచ్ఛందంగా నది పరిసరాలను శుభ్రం చేస్తున్నారు. వారు ఒకవైపు శుభ్రం చేస్తుంటే స్థానికులు కొందరు రాత్రి కి రాత్రే చెత్తాచెదారం పెడతాలను పారవేస్తున్నారు. నదీ పరివాహకంలో వ్యర్థాలు వలన



నదికి దగ్గరలో నివాసం ఉంటున్న ప్రజలు పారిశుధ్యంలో లోపించి అనారోగ్యానికి గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు వ్యర్థాలను వేయకుండా తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



హిందూపురం మేజర్ న్యూస్:-విజయవాడలో ఇటీవల రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు, ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ జె ప్రకాష్ మాదిగ, సత్య సాయి జిల్లా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి టి గంగాధర్, ఉపాధ్యక్షుడు రామచంద్రప్ప, కార్యదర్శి రెడ్డప్పలు మంత్రి నారా లోకేష్ కి పూల బొకాయి అందించి శు భాకాంక్షలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేసేది టిడిపి తోనే సాధ్యమని దీన్ని దృష్టిలో పెట్టుకొని మాదిగల రిజర్వేషన్ సమస్యలు పరిష్కరించాలని మంత్రికి విన్నవించారు. ఇందుకు మంత్రి సాలనుకూలంగా స్పందించినట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు పేర్కొన్నారు .

## గిరిజన అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సీట్లు భర్తీ చేయండి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అంబేద్కర్ గిరిజన గురుకుల విద్యార్థులు చాలా అవస్థలు పడుతున్నారని, వెంటనే వారికి సీట్లు భర్తీ చేయాలని గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు జి మల్లికార్జున నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని కరువుకు ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎస్సీ ఎస్టీ విద్యార్థులు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదివే స్తోమత లేక చాలామంది విద్యార్థులు అంబేద్కర్ గిరిజన గురుకుల పాఠశాలలో అప్లై చేసుకున్నారన్నారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ సీటు కేటాయించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్, గిరిజన గురుకుల పాఠశాలలో టీచర్ పోస్టులు భర్తీ చేసి మౌలిక సౌకర్యాలు కల్పించాలని చెప్పి కూడా ఈ సందర్భంగా చేశారు. ఎంతోమంది విద్యార్థులకు సీటు రాలేక ఎస్టి ,ఎస్సి ఆఫీసుల చుట్టూ ఉన్నత అధికారులు చుట్టూ తిరుగుతున్నారే తప్ప ఎస్ టి, ఎస్ సి విద్యార్థుల సమస్యలు పరిష్కరించి అధికారులు కరువయ్యారని తెలిపారు.విద్యార్థులకు న్యాయం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

## నేడు వారపు సంత వేలం

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ప్రతి గురువారం నిర్వ హించే వారపుకు సంబంధించి సంత నిర్వహణ హక్కులను ఒక సంవత్సరం పాటు పొందుటకు పై అధి కారుల అదేశాలు మేర కు సర్పంచ్ పంచ రత్నమ్మ అధ్యక్షతన ఈవోఅర్డి నేతృత్వం లో నేడు బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి వసుంధర తెలిపారు. వేలంలో పాల్గొనద లచిన వారు రూ. 5వేలు దారవత్తుగా చెల్లించి పాల్గొనాలని కార్యదర్శి తెలిపారు.

## అంగన్వాడి కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ సంబరాలు..



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గౌరపురం సెక్టార్ పరిధిలోనీ గ్రామాలైన అన్ని అంగన్వాడి కేంద్రాల్లో మంగళ వారం గ్రాడ్యుయేషన్ సంబరాలు సిడిపివో వరలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. అందులో భాగంగా నా అంగన్వా డి కేంద్రాల్లో చదువు కుంటున్న చిన్నారులకు పౌష్టికాహారంతో పాటు, పాటలతో అల్లరించేందుకు వారికి తగిన ప్రోత్సాహ బహుమతులతో పాటు అంగన్వాడి కేంద్రాలకు వచ్చే విధంగా చిన్నారులు ప్రోత్సహించేందుకు గ్రాడ్యుయేషన్ కార్యక్రమం నిర్వహిం చినట్లు ఆమె తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు చిన్నారులు అంగన్వాడి కేంద్రాలకు పంపాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ విజయ కుమారి, అంగన్వాడి కార్యకర్తలు షీమిమ్, వెంకట నర్సమ్మ, పార్వతమ్మ ,సనందమ్మ, సుకన్య, ప్రమీలమ్మ, వసంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు మండల మహాసభ

### – అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలపై రాజకీయ వేధింపులు ఆపాలి

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్ర సమీపంలోని డంపింగ్ యార్డ్ వద్ద మంగళ వారం సిఐటియు మహాసభ వేమన్న ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ మహాసభకు సిఐటియూ జిల్లా ఉపాధ్య క్షులు జిఎల్ నరసింహులు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ సిఐటియు కార్మికుల పక్షాన నిలవడం జరుగుతుందని, కొన్నిచోట్ల అంగన్వాడి, ఆశ వర్కర్స్‌పై రాజకీయ వేధింపులు జరుగుతున్నాయన్నారు.మరికొన్ని చోట్ల స్కూల్లో చీపర్స్ పైన వారి పనిని వేరే వా ళ్ళకి ఇవ్వడానికి రాజ కీయ నాయకులు వత్తా సు పలుకుతు న్నారని ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మహాసభ అనంతరం తనక ల్లు మండల కమిటీని ఎంపిక చేశారు.సిఐటియు మండల కన్వీనర్ గా ఒంటెద్దు వేమన్న, కో కన్వీనర్‌గా నరసింహారెడ్డిని ఎన్నుకోవడం జరిగిం ది. అలాగే ఈ కమిటీలో సభ్యులుగా భాగ్యమ్మ, నాగలక్ష్మి, కళావతి, మంజుల, రాజి, జి రమణ నాగేంద్ర, కృష్ణప్ప ఎంపిక చేశా రు. ఈ కార్యక్రమం సిఐటియు మున్సిపల్ జిల్లా కార్యదర్శి లక్ష్మీనా రాయణ, సిఐ టియు జిల్లా కమిటీ సభ్యులు జగన్మోహన్, సిపిఎం మండల కార్యదర్శి శివన్న, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# ఎమర్జెన్సీని దేశ ప్రజలు మరచిపోలేరు

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ప్రజాస్వామ్య భారతదేశంలో 1975 జూన్ 25న ఎమర్జెన్సీని అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ప్రక టించడం ఒక చీకటి రోజు అని, దేశ ప్రజలు ఎప్పటికి మరచిపోలేరని బీజేపీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళ వారం నగరంలోని ఎస్ఎస్బీఎన్ కళాశాల ప్రాంగణంలో ఎమర్జెన్సీ వ్యతిరేక దినంపై బీజేపీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. తొలుత ఎమర్జెన్సీలో అరెస్టు అయిన నగరానికి చెందిన పరచూరు రమేష్, బద్రీనాథ్‌లను ఆయన సన్మానించారు. అనంతరం సందిరెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ 1971లో ఎన్నికల అవినీతికర వ్యవహారాల వలన ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని అలహాబాద్ హైకోర్టు ఆమె ఎన్నికను రద్దు చేసిందన్నారు. అధికారం చేజారికుండా ఉండడానికి 1975 సంవత్సరంలో జూన్ 25 వ తేదీన అర్ధరాత్రి మంత్రి మండలానికి ముందస్తు సమాచారమే లేకుండా అత్యవసర పరిస్థితి ప్రకటించేందుకు ఇందిరాగాంధీ రాష్ట్రపతి వద్దకు వెళ్ళడం, రాష్ట్రపతి ఒప్పుకోకపోతే సంజయ్ గాంధీ రాష్ట్రపతిని బలవంతంగా ఒప్పించి సంతకం చేయించారన్నారు.. ఇది ప్రజాస్వామ్యం అని గొంతు ఎత్తిన ప్రతి ఒక్కరికీ పోలీసులు చేత చిత్ర హింసలు పెట్టించిందన్నారు. ఆనాటి ప్రతిపక్ష నాయకులు అటల్ బిహారీ వాజపేయిని, అద్వానీ, జయప్రకాశ్‌ని కారగారంలోకి బందించారన్నారు. 1.4 లక్షల మందిని అరెస్టు చేశారని, కస్టడీలో 22 మంది చనిపోయారన్నారు. దేశ వ్యాప్తంగా విద్యుత్ ఆపేసి, ప్రసార మాధ్యమాలు ఆపేసారన్నారు. ఇలాంటి కాంగ్రెస్ పార్టీని భారతీయులు ఎవ్వరు క్షమించరాదని ఎన్నో అరాచకాలు పాల్పడి, రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ అధికార దాహంతో కాంగ్రెస్ పార్టీ ఈనాటికీ అసాధారణ హామీలు ఇస్తూ ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తోందని, దేశంలో కాంగ్రెస్ సొంతంగా అధికార చేపట్టడం అసాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జగన్మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, అనంతపురం అసెంబ్లీ కన్వీనర్ గొంది అశోక్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అనంత కుమారి, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు రంజిత్ నాయక్, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు ప్రభుకుమార్ ,మల్లేశ్వరి, చలపతి, జిల్లా ఉపాధ్యక్షులు గిరిజాకుమారి, జిల్లా కార్యదర్శి ఈశ్వర్ ప్రసాద్, వీరాంజనేయులు మండల అధ్యక్షులు అయ్యన్న, లక్ష్మణ్ , ఓబిరెడ్డి, సుధాకర్ రావ్, చక్రధర్, అమర్, చిరంజీవి, తరుణ్, రమేగౌడ పాల్గొన్నారు.



# ముదిగుబ్బలోని పేదల సొంతింటికల నెరవేరేనా?

**- సొంతింటి కోసం ఏళ్ల తరబడి ఎదురుచూపులు**
**- నూతన ప్రభుత్వంపై ఆశలు పెట్టుకున్న పేదలు**

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని నిరుపేదలకు రాష్ట్ర విభజన అనంతరం గత ప్రభుత్వాలు పలు దఫాలు ఇంటి పట్టాలు మంజూరు చేయడం జరిగింది. అనంతరం ప్రభుత్వాలు మార డం.. అవంతరాలు ఏర్పడడం వలన ముదిగుబ్బలోని నిరుపేదలు పట్టాలు పొందిన ఇళ్ల నిర్మా ణాలు చేపట్టలేని స్థితిలో వారి సొంత ఇంటి కల ఎండ మావిగా మారింది. నూతన ప్రభుత్వ హయాంలోనైనా పేదల సొంతింటి కల నెరవే రేలా?.. చర్యలు తీసు కోవాల్సిన పేదలు కోరుతున్నారు. వివిధ ప్రాంతాల నుండి మండల కేంద్రానికి వలస వచ్చిన, స్థానిక నిరుపేదలకు పక్కా ఇళ్ల నిర్మాణం కొరకు గతంలో పట్టాలు మంజూరు చేసిన సకాలంలో లబ్ధిదారు లకు స్థలాలు చూపక పోవడం..పక్కా ఇల్లు మంజూరు చేయక పోవడం వలన నిర్మా ణాలు చేపట్టకపో వడంతో అనంతరం వచ్చిన నూతన ప్రభుత్వాలు పాత వాటిని రద్దు చేయడం నూతనంగా పట్టాలు పంపిణీ చేపట్టడం రివాజుగా మారింది, గతంలో పట్టాలు పొం దిన ప్రభుత్వాలు మార డంతో అవి నిరుపయో గంగా మారుతున్నా యని పలువురు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. గత తెలుగుదేశం ప్రభు త్వంలో పట్టణ శివా రులో కదిరి వైపున 2018 వ సంవత్స రంలో సుమారు 18 ఎకరాలు భూమి సేకరించి 530 మంది నిరుపేద కుటుంబాలకు పట్టాలు ఇవ్వడం జరిగిందని సకాలంలో ఇంటి నిర్మాణాలు చేపట్టక పోవడం, ఇంటి స్థలాలు చూపకపోవడం, పక్కా ఇల్లు మం జూరు కాకపోవ డం తదితర కారణాల వలన లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు చేపట్ట లేకపోయారు. 2019లో వైకాపా ప్రభుత్వం అధికారం లోకి రాగా అదే ప్రాం తంలో 2021 లో గత పట్టాలు మూల నవేసి 670 మందికి పట్టాలి ఇవ్వడం జరిగింది, అదనంగా 2022లో అనంతపు రం వైపున పట్టణ శివారులో అదనంగా భూములు సేకరించి సుమారు 250 మందికి ఇంటి పట్టాలు పంపిణీ చేయ డం జరిగింది. వైకాపా ప్రభుత్వంలో మొదటి విడతలో పట్టణాల లోనూ ఇంటి నిర్మా ణాలు చేపట్టినట్లు రెండవ విడతలో మండలంలో పక్కా ఇళ్ల నిర్మాణాలు చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది. రెండు ప్రాంతాలలోనూ సుమారు 800 మంది కి పట్టాలు పంపిణీ చేసిన స్థలాలు చూపక పోవడం, పక్కా ఇల్లు మంజూరు చేయకపోవడం తదితర కారణాల వలన పట్టా లు పొందిన నిరుపేదలు ఇళ్ల నిర్మాణాన్ని చేపట్ట లేకపోవడం తో ఆ స్థలాలు ముళ్ళకం పలకు నిలయాలుగా మారాయి. 2024లో వైకాపా ప్రభుత్వం అధికారం కోల్పోవడం, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో తిరిగి నిరుపేదల్లో ఆశలు చిగురించాయి. నిరుపేదలుగా గుర్తిం చిన లబ్ధిదారులకు ఇప్పటివరకు రెండు మూడు దఫాలుగా పట్టాలు పంపిణీ చేసిన ఇంటి నిర్మాణాలు చేపట్టకపోవడంతో లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో మాదిరి పాత పట్టాలు రద్దుచేసి నూతన పట్టాలు మంజూరు చేస్తారా? గతంలో పట్టాలు పొందిన లబ్ధిదారులకు కేటాయిస్తారా ?అని ఆందోళన లబ్ధిదారులు నెలకొని ఉంది. గత ప్రభుత్వాలు లబ్ధిదారు లుగా గుర్తించిన వారు నూతన ప్రభుత్వాలలో అనర్హులుగా తొలగిం చడం కొనసాగడం వలన లబ్ధిదారులలో ప్రస్తుతం అదే రీతి కొనసాగుతుందని ఆలోచనతో లబ్ధి దారులలో భయాం దోళనలు వ్యక్తం అవుతున్నాయి. దశా బ్దాలుగా ఎదురుచూ సిన నిరుపేదల సొంతింటి కల నెరవేరేలా నూతన ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవా లని, అర్హులైన వారికి ఇంటి స్థలాలు, ఇళ్ల నిర్మాణాలు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నిరుపేదలు ఎదురు చూస్తున్నారు.





జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
పెనుకొండ ఇన్‌చార్జ్, పెనుకొండ టౌన్,
పెనుకొండ రూరల్, పరిగి, చెన్నె కొత్తపల్లి,
యల్లనూరు, పుట్లూరు, యాడికి
పెద్దపప్పూరు, నార్పల, అమడగూరు

# సమస్యల పరిష్కారంపై దృష్టి సారించండి

**- జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్**

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: ప్రజలు వివిధ సమ స్యలపై అధికారుల వద్దకు వస్తే వెంటనే ఆ సమస్యలపై దృష్టి సారించాలని, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ రెవెన్యూ అధికారులకు సూచనలు ఇచ్చారు. నిత్యము ప్రజలు రెవెన్యూ, పౌర సరఫరాలకు సంబం ధించి, తదితర వాటిపై ప్రత్యేక చొరవ చూపా లని ఆదేశించారు. అనంతరం జెసి, ఆర్డీవో భాగ్యరేఖ సంయుక్తంగా సివిల్ సప్లై గోడౌన్ లో, అలాగే పెట్రోల్ బంక్ నందు రికార్డులు పరిశీలించారు. సివిల్ సప్లై అనే క ఫిర్యాదులు వస్తు న్నాయని వాటిపై శ్రద్ధ చూపాలని ఆదేశిం చారు. తో పాటు అధికారులు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వీడి ప్రజా సమస్యల పట్ల దృష్టి సారించాలన్నారు. చౌక ధాన్యపు షాపులకు సంబంధించి నిత్యవసర సరుకులు యధావిధిగా పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఖాజాబీ, సి ఎస్ డి టి రమాదేవి, ఆర్ ఐ నాగేంద్ర, డేటా ఎంట్రీ ఆపరేటర్, లక్ష్మీపతి, సురేంద్ర తదితరులు ఉన్నారు.



# కుప్పంలో చంద్రన్న పర్యటన



## మెగా డీఎస్సీ విడుదల పట్ల ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు..

### - ఎమ్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి సుదర్శన్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకొని మెగా డీఎస్సీపై తొలి సంతకం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ పేర్కొన్నారు. అదేవిధంగా దళిత విద్యార్థులకు ప్రతి జిల్లాకు ప్రత్యేకమైన కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వైసిపి హయాంలో ఒక డీఎస్సీ కూడా విడుదల చేయకుండా నిరుద్యోగులకు అన్యాయం చేశారన్నారు. అనంతపురం లాంటి కరువు జిల్లాలో దళిత విద్యార్థులకు ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని సుదర్శన్ కోరారు.

## చుక్కల భూముల సమస్యలు పరిష్కరించాలి

### - సిపిఐ నాయకులు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: రైతాంగానికి తీవ్ర వేద నకు గురి చేస్తున్న చుక్కల భూముల సమస్యను నూతన ప్రభుత్వమైన పరిష్కరించి రైతాంగానికి ఊరట కల్పించాలని మంగళవారం మండల సిపిఐ కార్యదర్శి శ్రీనివాసులు విలేకరుల సమావే శంలో పేర్కొ న్నారు. 2018 వ సంవ త్సరంలో అప్పటి తెలు గుదేశం ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భూములు అన్యాక్రాం తం కాకుండా రక్షిం చడానికి 1954 ముందు మంజూరైన పాత పట్టా భూము లను తాత్కాలికంగా 22 ఏ నిషేధిత జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. వేలాది ఎకరాల భూ ములు రెవెన్యూ రికా ర్డులలో చుక్కల భూ ములుగా నమోదు చేయడం జరిగింద న్నారు. తద్వారా రైతు లు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, దీనిని గమ నించిన ప్రభుత్వం నిషేధిత జాబితా చట్టాన్ని సవరించి చుక్కల భూముల సమస్యను పరిష్కరిం చాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింద న్నారు. అనంతరం 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారం లోకి రావడం జరిగిందని చుక్కల భూముల సమస్యను పట్టించుకో కపోవడం, రైతాంగ సమస్యను గుర్తించక పోవడంతో ఆ సమస్య నేటికీ కొనసాగుతోంద న్నారు. రైతుల ఎదు ర్కొంటున్న సమస్యను గత ప్రభుత్వం దృష్టికి పలు దఫాలుగా తీసుకొని వచ్చినా ఫలితం లేకుండా పోయిందన్నారు. వంశ పారంపర్యంగా వచ్చిన భూములను దశాబ్దా లుగా సాగు చేసుకుం టున్న తమ అవసరాల నిమిత్తం విక్రయించు కొనడానికి అవకాశం లేకపోవడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు కు గురి అయ్యార న్నారు. భూముల విక్రయానికి సంబంధించి రిజిస్ట్రేషన్లు కాకపో వడం, అన్నదమ్ములు భూములను పంచు కున్న రిజిస్ట్రేషన్ చేసుకున్న లేకపోవ డంతో తీవ్ర సమస్యలు ఎదుర్కొన్నారన్నారు. పిల్లల విద్యాభ్యాసం, వారి స్వయం ఉపాధి కోసం వ్యాపారాలు చేయాలన్న, సాగు నిమిత్తం చేసిన అప్పులు తీర్చుకోవా లని తమకున్న కొద్ది పాటి భూములను గత్యంతరం లేని స్థితి లో రైతులు అమ్ముకొా నడానికి ప్రయత్నించిన సంబంధిత భూములు నిషేధిత చుక్కల భూ ములుగా నమోదు కావడంతో రిజిస్ట్రేషన్ జరగని పరిస్థితి నెల కొందన్నారు. ప్రభుత్వం తక్షణమే రైతాంగ అవ సరాల నిమిత్తం చుక్క ల భూముల జాబితా లో ఉన్న వాటిని తొలగించాలని వారి సందర్భంగా కోరారు.

## గిరిజన అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో సీట్లు భర్తీ చేయాలి..

### - జిపిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు మల్లికార్జున నాయక్..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లాలో గిరిజన అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో సీట్లు భర్తీ చేయాలని గిరిజన ప్రజా సమైక్య జాతీయ ఉపాధ్యక్షులు మల్లికార్జున నాయక్ కోరారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ సీటు కేటాయించాలని మల్లికార్జున డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయం చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

## మాదిగల ఆత్మగౌరవ కవాతు జయప్రదం చేయండి

తాడిపత్రి మేజర్ న్యూస్: మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు మాదిగ అస్తిత్వానికి, ఆత్మ గౌరవానికి సూచికగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భవించి 30ఏళ్ళు పూర్తి కాబోతున్న సందర్భంగా జులై 7వ తేదీన మాదిగల ఆత్మగౌరవకవతుకు వరంగల్ వేదికగా జరగనుంది అని ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి యాడికి మండలంలోని మాదిగ మాదిగఉపకులాల వారు అత్యధికంగా తరలివచ్చి జయప్రదం చేయలని తాడిపత్రినియోజకవర్గ కో ఇన్చార్జ్ ఎంపీ పుల్లయ్య మాదిగ,తాడిపత్రి టౌన్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు రాజరత్నం మాదిగ పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎం.నారాయణస్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు టైలర్ పుల్లయ్య మాదిగ,ఆటో ప్రసాద్ మాదిగ,ఆటో రామంజి మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## స్పీకర్‌కు మాజీ సీఎం వైఎస్ జగన్ లేఖ రాయడం హాస్యాస్పదం

### - ఆంధ్ర రాష్ట్ర ప్రజాసమితి పార్టీ ఉపాధ్యక్షుడు డా.నల్లాని రమేష్ నాయుడు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర అసెంబ్లీలో 11 ఎమ్మెల్యేలు ఉన్న వైఎస్ఆర్సీపీకి ప్రతిపక్ష హెూదా కల్పించాలని ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్పీకర్‌కు లేఖ రాయడం హాస్యాస్పదమని ఆంధ్ర రాష్ట్ర ప్రజాసమితి పార్టీ ఉపాధ్యక్షుడు డా.నల్లాని రమేష్ నాయుడు విమర్శించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల అసెంబ్లీ స్పీకర్ ఎన్నిక సందర్భంగా జగన్ మోహన్ రెడ్డి ,వారి ఎమ్మెల్యేలు హాజరు కాకపోవడం, తను ఎమ్మెల్యే గా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే సభా మర్యాదలు కనీసం పాటించకుండా వెళ్లిపోవడం లెక్కలేని తనమేనన్నారు. మంత్రుల తర్వాత వైఎస్ జగన్ ప్రమాణం చేయించడం పద్ధతులకు విరుద్ధమని కనీసం ఇంకితం లేకుండా ఎలా అంటారని, నీకు ఆ అవకాశం ఇచ్చిన సీఎం చంద్రబాబు నాయుడు చేసిన తప్పని, అక్షర క్రమంలో నీతో ప్రమాణం చేయించి ఉంటే బాగుండేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు అభిప్రాయ పడుతున్నారని తెలిపారు. మరి అలాంటప్పుడు ఏ మొహం పెట్టుకొని ప్రతిపక్ష హెూదా కోరుతూ స్పీకర్ కు లేఖ ఎలా రాస్తావని అన్నారు.ప్రజలకు నువ్వు ఎంతమాత్రం అవసరం లేదనే నీకు కేవలం పదకొండు సీట్లు ఇచ్చారని,మరి అటువంటప్పుడు ప్రజా సమస్యలు బలంగా వినిపించాలని అనండం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేవలం వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి గా చేసిన సుపరిపాలన,సంక్షేమ అభివృద్ధిలను దృష్టిలో పెట్టుకొని ఆయన తనయుడుగా నువ్వు కూడా మేలు చేస్తావని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు భావించి ఏకపక్షంగా నీకు పట్టం కట్టబెడితే,నువ్వు మాత్రంకేవలం నిన్ను చూసే ప్రజలు గెలిపించారని నువ్వు భ్రమపడి,నీ విధ్వంస పరిపాలతో రాష్ట్రాన్ని అన్ని రకాలుగా సర్వ నాశనం చేయడంతోనే ప్రజలు కనీస ప్రతిపక్ష హెూదా కూడా ఇవ్వకుండా నిన్ను వద్దనుకున్నారన్నారు. రాష్ట్ర పజలు, వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు కూడా వైఎస్ జగన్‌ను నమ్మే పరిస్థితుల్లో లేరని, రాష్ట్రంలో ఆ పార్టీ ఉండదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

## వృద్ధుడిని ఆదుకోండి..

**-కుటుంబానికి సమాచారం అందించినా... స్పందించలేదు**

**-మానవతా విలువలు కరువైన సమాజం**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో దాదాపు 85 సంవత్సరాలు వయస్సు కలిగిన గంగయ్య అనే వృద్ధుడు లేవలేని పరిస్థితుల్లో ఉన్నాడు. వివరాలకు వెళితే కడప జిల్లా పులివెందులకు చెందిన గంగయ్య గత కొన్ని సంవత్సరాల కిందట కుటుంబాల కలహాల వల్ల ధర్మవరమునకు వచ్చాడు. అప్పటినుంచి తాసిల్దార్ కార్యాలయం బయట ఉన్న ఓ చిన్ని టీ కొట్టులో పని చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు. తదుపరి గంగయ్య గత కొన్ని రోజులుగా పూర్తి అనారోగ్యంతో లేవలేని పరిస్థితిలో ఉండిపోయాడు. టీ కొట్టు నడుపుతున్న ప్రకాష్ అతనిని తాసిల్దార్ కార్యాలయ ఆవరణములో కొంతమంది వ్యక్తుల సహాయంతో అక్కడ పెట్టించాడు. కానీ తాసిల్దార్ కార్యాలయం కువచ్చు ప్రజలకు ఈ దృశ్యం చూసి అయ్యో అని తెలుపుతున్నారు. అంతేకాకుండా అతని మలమూత్రాలు కూడా అక్కడే చేసుకోవడంతో దుర్వాసన కూడా వెదజల్లుతుంది. ఈ సమాచారాన్ని పులివెందులలో గల కుటుంబ సభ్యులకు తెలిపిన ఫలితం లేకపోవడంతో, గంగయ్య ప్రాణం పోయేలా ఉందని, స్థానికులు తెలుపుతున్నారు. ఈ సమాచారాన్ని వన్ టౌన్ పోలీసులు కూడా స్థానికులు తెలిపారు. ఈ వృద్ధుని ఈ స్థితికి తెచ్చిన కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకొని, గంగయ్య ప్రాణాలను రక్షించాలని ప్రజలు కోరుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉంది. ఇటువంటి సంఘటనలు చాలా జరుగుతున్నాయి. మానవతా విలువలు పడిపోయేలా సమాజంలో ఆగుపడడం దురదృష్టకరం, బాధాకరమని పలువురు తెలుపుతున్నారు.

## జూలై 7న మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయండి

### - ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్ నాయకులు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** జూలై 7న వరంగల్లో నిర్వహించే మాదిగల ఆత్మ గౌరవ కవాతును జయప్రద చేయాలని ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు బుదేప్ప, తాడిమర్రి రామాంజనేయులు గజ్జల రామాంజనేయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు పల్లె పాట ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆత్మ గౌరవ కవాతులోని పలు విషయాలను తెలియజేశారు. వందలాదిమందిగా ఈ కవాతులో పాల్గొని విజయవంతం చేసేలా సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడిమర్రి రామాంజనేయులు, చిల్లవారిపల్లి శివయ్య, మల్లేనిపల్లివీర రామకృష్ణ, పూజారి పెద్దన్న, సుధాకర్, భావన, నాగేపల్లి బాబు నాగేంద్ర, గుడ్ సెట్ కొట్టాల రమేష్, గుడ్ సెట్ సాకే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అనంత అభివృద్ధికి కలిసికట్టుగా పని చేద్దాం...

### - ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం నగర అభివృద్ధి కొరకు కలిసికట్టుగా పనిచేద్దామని జనసేన నాయకులతో అనంతపురము అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కార్యాలయంలో ఆయన జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు ఆధ్వర్యంలో జనసేన నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట ప్రసాద్ మాట్లాడుతూ... టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి సూచనల మేరకు కూటమి నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేయడం ద్వారా అభివృద్ధికి సంక్షేమానికి బాటలు వేద్దాం అన్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మధ్య ఆత్మీయ పలకరింపులు అభివృద్ధిపై చర్చ జరిగింది. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, హుస్సేన్, నగర కార్యదర్శులు కుమ్మర మురళి, లాల్ స్వామి, నగర సహాయ కార్యదర్శి వల్లంశెట్టి వెంకటరమణ, నాయకులు రహీం భాష, తిమ్మప్ప, హిద్దు, హరికృష్ణ ప్రసాద్, గోవర్ధన్, విజయ్ రాయల్, రమణ, ఉదయ్, నౌషా తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి ఎగువతండాలో డయేరియా ఉగ్రరూపం

### – కనిపించని ఆరోగ్య శాఖ అధికారులు

పామిడి, మేజర్ న్యూస్ : మండలంలోని రామగిరి ఎగువతండాలో డయేరియా ఉగ్రరూపం దాల్చింది. ఐదు రోజుల్లో ముగ్గురు డయేరియాతో మృత్యువాతపడ్డారు. మరో ఇరవై కుటుంబాలకు చెందిన పలువురు వాంతులు, విరేచనాలతో ఆసుప త్రుల పాలయ్యారు. ఈ నెల 21న ఆర్ బద్దమ్మ(65), 22న ఆర్ రాము నాక్ (45) మృతి చెందారు. ఆ తర్వాత మంగళవారం సాయంత్రం బీ రేణుకబాయి(26) మృతి చెందింది. దీంతో ఒక్కసారిగా ఆ గ్రామం విషాదఛాయల్లో కూరుకుపోయింది. మొదట్లో సాధరణ వాంతులు, విరేచనాలు అనుకొని పలువురు ప్రథమ చికిత్స చేయించుకొని నిర్లక్ష్యం చేశారు. ఒక్కొక్కరుగా మృతి చెందడంతో బిక్కు బిక్కుమంటూప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవించాల్సిన దుస్థితి దాపురించింది. ఎప్పుడు ఎవరు తనువు చాలిస్తారోనని క్షణ క్షణం.. భయం భయంగా జీవనం సాగిస్తున్నా మంటూ ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఎక్కువ అవడంతో జిల్లా కేంద్రంలోని ఆసుప త్రులకు పరుగులు తీస్తున్నారు. ఆరోగ్యశాఖ ఏ మాత్రం స్పందించకపోవడంపై ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. మృతురాలు రేణుకబాయికి భర్త అజయ్నాయక్ తో పాటు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు సంతానం. గ్రామంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## జడ్పీ ఉద్యోగి ఆకస్మిక మృతి..

## నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే యామిని బాల

గార్లదిన్నె మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా పరిషత్ ఉద్యోగి మల్లికార్జున మంగళవారం తెల్లవారుజామున ఆకస్మికంగా మృతి చెందారు. సోమవారం రాత్రి స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. జడ్పీ ఉద్యోగి మలికార్జున గుండెపోటుతో మరణించారన్న విషయం తెలియగానే సింగనమల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే యామిని బాల అతడి ఇంటికి చేరుకొని మృతుడి భౌతిక ఖాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబికులను ఆమె ఓదార్చారు.

